
జిల్లా ప్రగతి
# మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
RNI-TEL/2014/56375
MANAPRAGATHI NEWS CHANNEL
...తెలుగు జాతీయ దిన పత్రిక

**విలేకరులు కావలెను**
పాఠకుల ప్రజాధరణ పొందుతున్న మన ప్రగతి తెలుగు జాతీయ దినపత్రికలో పనిచేయుటకు
స్టాఫ్ రిపోర్టర్స్, నియోజకవర్గ, మండల విలేకరులు కావలెను.
అనుభవజ్ఞులకు ప్రాధాన్యత
సంప్రదించండి :
మేదరబోయిన శ్రీనివాస్ (ఎడిటర్)
M.A., B.Ed.
సెల్ : 8341423389, 6281163825

Published from hyderabad, circulated to hyderabad, nalgonda, khammam, Rangareddy, Waramgal, Amaravathi,kadapa,kurnool,

హైదరాబాద్ సంపుటి:11 సంచిక:240 ఆదివారం 11 మే 25 పేజీలు:10 వెల:5 సంపాదకులు: మేదరబోయిన శ్రీనివాస్

# విరమణ ఉల్లంఘన



- కాల్పుల విరమణకు భారత్, పాక్ ఓకే.. ఒప్పందం కుదిరిన గంటల్లోనే పాక్ ఉల్లంఘన
- రాత్రంతా జరిపిన చర్చలు ఫలించాయి: ట్రంప్
- వెంటనే, పాక్ విదేశాంగ మంత్రి దార్ సమర్ధన
- విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయని పోస్టు
- పాక్ దిగి వచ్చింది.. ఆ దేశ డీజీఎంవో ఫోన్ చేశారు
- మన డీజీఎంవో అంగీకారం.. మళ్లీ రేపు
- ఇరు దేశాల డీజీఎంవోల భేటీ: విక్రమ్ మిస్రి
- సింధు నిలిపివేత, వీసా ఆంక్షలు కొనసాగుతాయి
- భారత్‌పై ఉగ్ర దాడులను యుద్ధంగా పరిగణిస్తాం
- మన షరతుల ప్రకారమే విరమణ ఉండాలన్న మోదీ
- ఆ తర్వాత 4 గంటలకే పాక్ సైన్యం ఉల్లంఘన
- డ్రోన్లతో దాడి.. బీఎస్‌ఎఫ్ ఎస్సై వీర మరణం
- జరుగుతున్నాయి.. ఒప్పందం ఎక్కడ?: ఒమర్
- కశ్మీరు నుంచి గుజరాత్ వరకూ మళ్లీ చిమ్మ చీకట్లు
- పాక్ మళ్లీ కాల్పులు జరుపుతోంది.. ఖండిస్తున్నాం
- సీరియస్‌గా తీసుకుంటాం.. ప్రతిచర్య తప్పదు: మిస్రి

మన ప్రగతి న్యూస్/ న్యూఢిల్లీ,

సాయంత్రం దాదాపు ఐదు గంటలు! భారత్, పాకిస్థాన్ కాల్పుల విరమణపై తొలుత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన! ఆ తర్వాత పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఈషాక్ దార్ సమర్ధన! సాయంత్రం ఆరు గంటలకు విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి నిర్ధారణ! సాయంత్రం ఐదు గంటల నుంచే ఇరు దేశాల మధ్య పూర్తిస్థాయి కాల్పుల విరమణ ఒప్పందం అమల్లోకి వచ్చిందని ప్రకటన! యుద్ధం నిలిచినందుకు ఇరు దేశాల ప్రజల్లోనూ ఓ ఊరట! ఇప్పటికైనా ప్రశాంతత నెలకొంటుందనే ఓ ఆశాభావం!

రాత్రి 9 గంటలు! మోసమే జీవన వేదంగా భావించే పాకిస్థాన్ తన వక్ర బుద్ధిని మరోసారి ప్రదర్శించింది! ఒప్పందం కుదిరి నాలుగు గంటలు కూడా కాకుండానే కాల్పుల విరమణను యథేచ్ఛగా ఉల్లంఘించింది! భారత్, పాక్ సరిహద్దు వెంబడి పెద్దసంఖ్యలో డ్రోన్లను ప్రయోగించింది! మన సైనిక పోస్టులపై పెద్దఎత్తున కాల్పులు జరిపింది. ఈ కాల్పుల్లో ఆర్‌ఎస్ పురలో బీఎసఎఫ్ ఎస్సై ఒకరు వీర మరణం కూడా పొందారు! మరి.. ఇప్పుడు కాల్పుల విరమణ ఒప్పందం అమల్లో ఉన్నట్లా? లేనట్లా? పాక్ దిగొచ్చిందా!? పాకిస్థాన్ నమ్మక ద్రోహంపై భారత్ ఏం చేయనుంది!? భారతీయులందరిలోనూ ఇదిప్పుడు మిలియన్ డాలర్ల ప్రశ్న!!

కొన్ని గంటల్లోనే.. పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. శ్రీనగర్‌లో భారీ పేలుళ్లు వినిపిస్తున్నాయి. ఉధంపూర్, బారాముల్లా, ఆర్‌ఎస్ పుర తదితర సెక్టార్లలోని భారత సైనిక పోస్టులపై పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది! శ్రీనగర్, పఠాన్‌కోట్, జైసల్మేర్, ఉధంపూర్, బార్మర్ తదితర ప్రాంతాల్లో యథావిధిగా చిమ్మ చీకట్లు నెలకొన్నాయి! పంజాబ్ గురుద్వారా

➤ మిగతా 2వ పేజిలో..



## బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

- నివాళి అర్పించిన మంత్రి సవిత
- ఊరేగింపేగా స్వగ్రామానికి చేరిక
- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- హాజరవుతున్న మంత్రులు పవన్, అనిత, లోకేశ్
- ఒక నెల జీతం సాయంగా ప్రకటించిన బాలయ్య

మన ప్రగతి న్యూస్/ శ్రీసత్యసాయి,

ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం పొందిన ఆర్మీ జవాన్ మురళీనాయక్ భౌతిక కాయం బెంగుళూరు ఎయిర్‌పోర్టుకు చేరుకుంది. సాయంత్రం జవాన్ స్వస్థలం గోరంట్ల మండలం కల్లితండాకు పార్థీవదేహం చేరుకోనుంది. బెంగళూరు ఎయిర్ పోర్ట్‌లో మురళీ నాయక్ భౌతికకాయానికి మంత్రి సవిత నివాళులర్పించారు. విమానాశ్రయం నుంచి జవాన్ భౌతికకాయాన్ని స్వయంగా మంత్రి సవితతో పాటు-, సత్యసాయి జిల్లా అధికారులు స్వగ్రామానికి తీసుకువస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దు కొడికొండ చెక్‌పోస్టు నుంచి జవాన్ భౌతికకాయాన్ని భారీ ర్యాలీతో స్వగ్రామం వరకు తీసుకెళ్లేందుకు పెద్ద ఎత్తున స్థానికులు తరలివస్తున్నారు. జవాన్ మురళీ నాయక్ అంత్యక్రియలు ఆదివారం స్వగ్రామం కల్లితండాలో జరుగ నున్నాయి. జవాన్ అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత , మంత్రి నారా లోకేష్ హాజరుకానున్నారు. గుమ్మయ్యగారిపల్లి నుంచి భారీ ర్యాలీని నిర్వహించిన అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

➤ మిగతా 2వ పేజిలో..



## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

- రాత్రంతా వారితో చర్చలు జరిపి ఒప్పించారు
- సోషల్ మీడియాలో డోనాల్డం ట్రంప్ పోస్ట్

మన ప్రగతి న్యూస్/ వాషింగ్టన్,

భారత్- పాకిస్థాన్‌లు కాల్పుల విరమణకు అంగీకరించాయని, ఇందుకు అమెరికా మధ్యవర్తిత్వం వహించిందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించారు. ఈ మేరకు తన ట్రూత్‌సోషల్‌లో శనివారం సాయంత్రం

➤ మిగతా 2వ పేజిలో..

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ

**రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ వెల్లడి**

మన ప్రగతి న్యూస్/ మాస్కో ఉగ్రవాదంపై పోరాడుతున్న భారత్‌కు తమ మద్దతు ఉంటుందని రష్యా మరోసారి స్పష్టం చేసింది. మునుపటి

➤ మిగతా 2వ పేజిలో..



## తారలు దిగి వచ్చిన వేళ

- వైభవంగా మిస్ వరల్డ్ పోటీల ప్రారంభం.. పాల్గొన్న 110 దేశాల సుందరీమణులు
- భారత్ తరపున నందినీ గుప్తా ప్రాతినిధ్యం.. వేడుకల్లో ఉట్టిపడిన తెలంగాణ సంస్కృతి
- ఆకట్టుకున్న పేరిణి నృత్యం.. 'భారత్ మాతాకీ జై' నినాదంతో మార్మోగిన ప్రాంగణం
- అత్యంత పటిష్ఠమైన భద్రత మధ్య పోటీలు.. ప్రారంభించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

మన ప్రగతి న్యూస్/ హైదరాబాద్,

దివిలో ఉండే తారలంతా భువికి దిగి వస్తే! అందులోనూ హైదరాబాద్‌కు వస్తే!! శనివారం సాయంత్రం గచ్చిబౌలిలోని ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్-2025 పోటీల ప్రారంభ కార్యక్రమం సరిగ్గా అలాగే కనిపించింది. 110 దేశాలకు చెందిన సుందరీమణులు పాల్గొంటున్న ఈ పోటీలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దాదాపు రెండున్నర గంటలపాటు ఈ కార్యక్రమం జరిగింది. ఈ పోటీలతో.. ఉద్యమగడ్డ తెలంగాణపై ప్రపంచ దేశాలన్నీ సాక్షాత్కరించాయి. ఆయా దేశాల జెండాలతో వారంతా కలిశసి ఒకేసారి ర్యాంపుపైకి రాగా.. భారత్ తరపున మిస్ ఇండియా నందినీ గుప్తా జాతీయ జెండాతో అందరికీ అభివాదం చేశారు. ఆ ఘట్టం ఉద్విగ్నభరితంగా సాగింది. పాకిస్థాన్‌తో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో.. ప్రపంచ దేశాలు పాల్గొనే మిస్ వరల్డ్ పోటీల్లో భారతదేశ జెండా కనబడగానే "భారత్ మాతాకీ జై" అనే నినాదంతో స్టేడియం మార్మోగింది. తెలంగాణ గేయంతో ప్రారంభమైన 72వ మిస్ వరల్డ్ పోటీల ప్రారంభ కార్యక్రమం.. జాతీయ గీతం జనగణమనతో పాటు అంతకుముందు మిస్‌వరల్డ్ గీతం ఆలాపనతో ముగిశాయి. మరోవైపు అందాలబామల ప్రదర్శన మధ్యలో తెలంగాణలోని పర్యాటక ప్రాంతాలు, వాటి ఔన్నత్యం తదితర అంశాలతో కూడిన కొన్ని వీడియో సందేశాలను ప్రదర్శించారు.

### ఆకట్టుకున్న పేరిణి నృత్యం..

మిస్ వరల్డ్-2025 పోటీల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, పాశ్చాత్య దేశాలకు చెందిన కొన్ని కళలను కూడా ప్రదర్శించారు. పలువురు కళాకారులతో తెలంగాణ రాష్ట్ర గేయం ఆలాపనతో కార్యక్రమం ప్రారంభం కాగా, ఆ తరువాత 250 మందితో ప్రదర్శించిన పేరిణి నృత్యం అందరినీ ఆకట్టుకుంది. అనంతరం ప్రదర్శించిన గుస్సాడి నృత్యం అలరించింది. తెలంగాణకు ప్రత్యేకమైన కొమ్ము నృత్యం ఆహుతులను ఎంతగానో ఆకర్షించింది. ఇక లంబాడ కళాకారుల దప్పు నృత్యం, ఒగ్గుడోలు కళాకారుల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. ప్రదర్శన మధ్యలో కొంతమంది కళాకారులు పిరమిడ్ ఆకారంలోకి వచ్చి పైన నిల్చున్న వ్యక్తి జాతీయజెండాను

➤ మిగతా 2వ పేజిలో..



## దేశమే ముందు

- దేశానికి కష్టమొస్తే కలిసి నడవాలి.. ప్రపంచాన్ని పీడిస్తున్న ఉగ్రవాదం
- త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం
- కాల్పుల విరమణ శుభపరిణామం
- కేంద్రానికి అండగా ఉంటాం: బాబు
- కుల మతాల ఐక్యతే బలం: పవన్
- రాజ్‌భవన్‌లో సర్వమత సమావేశం
- పాల్గొన్న సీఎం, డిప్యూటీ సీఎం

మన ప్రగతి న్యూస్/ అమరావతి,

"దేశానికి కష్టమొస్తే సంఘటితంగా ఉండటంతోపాటు కలిసికట్టుగా నడవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. మనం ఏ పరిస్థితుల్లో ఉన్నా దేశానికి కష్టమొస్తే దేశమే ముందు అనేది అందరి నినాదం కావాలి." అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. విజయవాడలోని రాజ్‌భవన్ లో గవర్నర్ అబ్దుల్ నజీర్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన 'ఇంటర్ ఫెయిత్'(సర్వమత) కార్యక్రమం నిర్వహించారు. ఈ సీందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. ప్రపంచాన్ని పీడిస్తున్న అతిపెద్ద సమస్య ఉగ్రవాదమని, దేశ అనిశ్చితికి.. ఆర్థిక ఇబ్బందులకు ఉగ్రవాదం, తీవ్రవాదం కారణమవుతున్నాయని పేర్కొన్నారు. "పహల్గాం ఉగ్రదాడి కేవలం పర్యాటకులపై జరిగింది కాదు. దేశ శాంతిసుస్థిరతలపై జరిగిన దాడి. కులమతాలకు అతీతంగా ఇలాంటి చర్యలను ఖండించాలి. దేశం కోసం పోరాడి మురళీనాయక్ వీరమరణం పొందటం బాధాకరం. మతవిద్వేషాలు లేని రాష్ట్రం మన ఏపీ. అందుకే ఇక్కడ అన్ని మతాల ప్రతినిధులతో కలసి సమావేశం ఏర్పాటు చేసుకున్నాం. ఉగ్రవాదంపై పోరులో త్రివిధ దళాలకు మద్దతుగా ఉందాం. ఎట్టకేలకు

➤ మిగతా 2వ పేజిలో..

# విరమణ ఉల్లంఘన

➢ మొదటి పేజీ తరువాయి

సమీపంలో పేలుళ్లు! ఆర్‌ఎస్ పురలో పాక్ కాల్పులకు బీఎస్ఎఫ్ ఎస్సై ఇంతియాజ్ వీర మరణం పొందారు. పాక్ నిరంతరాయంగా ప్రయోగిస్తున్న డ్రోన్లను భారత్ అడ్డుకుని పేల్చేస్తుండడంతో ఇరు దేశాల సరిహద్దుల్లోని వివిధ ప్రాంతాల్లో భారీ పేలుళ్లు సంభవిస్తున్నాయి. అక్కడి ప్రజల సంతోషం కొన్ని గంటలపాటు కూడా నిలవలేదు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందన్న ఊరట వారికి దక్కలేదు. నిజానికి, మూడు రోజులపాటు భారత్, పాకిస్థాన్ మధ్య కొనసాగిన ఉద్రిక్తతలకు శనివారం సాయంత్రం తాత్కాలికంగా తెరపడింది. రాత్రంతా చర్చలు జరిపామని, ఇరు దేశాలూ తక్షణ, పూర్తిస్థాయి కాల్పుల విరమణకు అంగీకారం తెలిపాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్టు పెట్టారు. ఆ తర్వాత కొద్ది సేపటికే పాకిస్థాన్ విదేశాంగ మంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈషాక్ దార్ స్పందించారు. తక్షణమే కాల్పుల విరమణకు భారత్, పాకిస్థాన్ అంగీకరించాయని ప్రకటించారు. తన సార్వభౌమాధికారం, ప్రాదేశిక సమగ్రత విషయంలో రాజీ పడకుండా ఈ ప్రాంతంలో శాంతి, భద్రతలు కాపాడేందుకు నిరంతరం శ్రమిస్తుందని కూడా తన ఎక్స్ ఖాతాలో పోస్టు పెట్టుకున్నారు. ఆ తర్వాత కొద్ది సేపటికే అంటే శనివారం సాయంత్రం ఆరు గంటలకు విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రి ఎప్పట్లాగే విలేకరుల ముందుకు వచ్చారు. "పాకిస్థాన్ దిగి వచ్చింది. ఆ దేశ డైరెక్టర్ ఆఫ్ మిలటరీ ఆపరేషన్స్ (డీజీఎంవో) మధ్యాహ్నం 3.30 గంటలకు భారత డీజీఎంవోతో చర్చలు జరిపారు. పూర్తిస్థాయిలో కాల్పులతోపాటు భూమ్మీద, ఆకాశంలోనూ, సముద్రంలోనూ సైనిక చర్యలను సాయంత్రం ఐదు గంటల నుంచి నిలిపివేయాలని ఇద్దరూ నిర్ణయించారు" అని ప్రకటించారు.

ఈ ఒప్పందం అమలుకు చర్యలు తీసుకోవాలని ఇరు వర్గాలకూ సూచించామని, డీజీఎంవోలు ఇద్దరి మధ్య ఈనెల 12వ తేదీన మళ్లీ చర్చలు జరుగుతాయని తెలిపారు. తొలుత, పాకిస్థాన్ డీజీఎంవో చొరవ చూపారని, మధ్యాహ్నం 3.35 గంటలకు ఆయనే ఫోన్ చేశారని, ఆ తర్వాత చర్చలు జరిగి ఒప్పందం కుదిరిందని వివరించారు. ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని విదేశాంగ శాఖ మంత్రి జై శంకర్ కూడా ప్రకటించారు. "కాల్పులు, సైనిక చర్య నిలిపివేతకు భారత్, పాకిస్థాన్ ఓ ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా దాని నిర్మూలనకు భారత్ ఎప్పటికీ కట్టుబడి ఉంటుంది" అని ప్రకటించారు. అయితే, కాల్పుల నిలిపివేతకు భారత్, పాక్ నేరుగానే కసరత్తు చేశాయని, అమెరికా మధ్యవర్తిత్వం తర్వాతే ప్రకటన వచ్చిందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఐక్యరాజ్య సమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ స్వాగతించారు. అన్ని రకాల రవాణాకు తమ గగనతలాన్ని తెరుస్తున్నట్లు ఆ తర్వాత పాకిస్థాన్ కూడా ప్రకటించింది. అన్ని విమానాశ్రయాల్లోనూ సాధారణ కార్యకలాపాలు అందుబాటులోకి వచ్చాయని పాకిస్థాన్ ఎయిర్‌పోర్ట్ అథారిటీ ప్రకటించింది.

### యథావిధిగానే సింధు జలాల నిలిపివేత

కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ సింధు జలాల నిలిపివేత నిర్ణయం యథావిధిగానే కొనసాగుతుందని భారత విదేశాంగ శాఖ వర్గాలు తెలిపాయి. వీసా ఆంక్షలను కూడా ఉపసంహరించేది లేదని తేల్చి చెప్పాయి. ఎటువంటి షరతులూ లేకుండానే కాల్పుల విరమణకు అంగీకరించామని చెబుతూనే.. సరిహద్దు ఉగ్రవాదాన్ని పాకిస్థాన్ అంతం చేసే వరకూ సింధు జల ఒప్పందం నిలిపివేత కొనసాగుతుందని వివరించాయి. దీనికితోడు, భారతదేశంలో ఎక్కడైనా ఉగ్రవాద ఘటన జరిగితే.. దానిని తమ దేశంపై యుద్ధ చర్యగానే భావిస్తామని చెబుతూ కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించినట్లు ఆ వర్గాలు వివరించాయి. అంతేనా.. మనం విధించే షరతుల ఆధారంగానే కాల్పుల విరమణ ఒప్పందం ఉండాలని ఎన్ఎసఏ అజిత్ డోభాల్, విదేశాంగ మంత్రి జైశంకర్‌కు ప్రధాని మోదీ స్పష్టం చేసినట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి.

### 4 గంటల్లోనే..

ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ ఒప్పందం జరిగి నాలుగు గంటలు కూడా కాకుండానే పాకిస్థాన్ సైన్యం దానిని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దు వెంబడి కాల్పులు జరిపింది. ఆర్‌ఎస్ పుర సెక్టార్లో జరిపిన కాల్పుల్లో బీఎస్ఎఫ్ ఎస్సై మహ్మద్ ఇంతియాజ్ వీర మరణం పొందారు. సరిహద్దు అవతలి నుంచి వచ్చిన గుళ్ల వర్షానికి మరో ఏడుగురు గాయపడ్డారని బీఎస్ఎఫ్ అధికారి ఒకరు తెలిపారు. జమ్ము కశ్మీర్, శ్రీనగర్ తదితర ప్రాంతాల్లో భారీగా పేలుళ్లు వినిపించాయి. సైరన్లు వినిపించాయి. చిమ్మ చీకట్లు అలముకున్నాయి. ప్రజల్లో ఎప్పట్లాగే భయాందోళనలు నెలకొన్నాయి. బారాముల్లా, బందిపొరా తదితర జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. "ఎక్కడా కాల్పుల విరమణ అమలు జరగడం లేదు. శ్రీనగర్ మధ్యలో ఎయిర్ డిఫెన్స్ యూనిట్లు ఇప్పుడే తెరుచుకున్నాయి. ఇంకెక్కడి కాల్పుల ఉల్లంఘన!? శ్రీనగర్ అంతటా భారీ పేలుళ్లు వినిస్తుంటే!?" అని ఎక్స్‌లో జమ్ము కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పోస్టు చేశారు. ఇక, జమ్ము కశ్మీరు వ్యాప్తంగా పెద్దఎత్తున డ్రోన్లు కూడా ఎగిరాయి. భారత బలగాలు వాటిని అడ్డుకుని కూల్చేశాయి. ఇక, రాజస్థాన్‌లోని జోధ్‌పూర్, జైసల్మేర్ తదితర ప్రాంతాల్లో ముందు జాగ్రత్త చర్యగా లైట్లు ఆర్పేయాలని ప్రజలకు సూచించారు. అలాగే, ఉధంపూర్, బార్మర్, పఠాన్‌కోట్, జైసల్మేర్ తదితర ప్రాంతాల్లోనూ పేలుళ్లు వినిపించాయి. అక్కడ కూడా లైట్లు నిలిపివేయడంతో చిమ్మ చీకట్లు నెలకొన్నాయి. అమృత్‌సర్‌లోని ఖాతా కంటోన్మెంట్ పరిధిలో దూసుకొచ్చిన డ్రోన్లను భారత సైన్యం కూల్చేసిందని, పాకిస్థాన్ యధేచ్ఛగా ఉల్లంఘనలకు పాల్పడుతోందని ఇండియన్ ఆర్మీ ఓ ప్రకటనలో తెలిపింది. ద్వైపాక్షిక ఒప్పందాన్ని ఉల్లంఘించి పాకిస్థాన్ కాల్పులు జరుపుతోందని ప్రభుత్వ వర్గాలు ఆరోపించాయి.

### ఉల్లంఘిస్తే.. ప్రతి చర్య తప్పదు: మిస్రీ

కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తే గట్టి ప్రతి చర్య తప్పదని విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రి పాకిస్థాన్‌ను హెచ్చరించారు. ఒప్పందం కుదిరిన తర్వాత కూడా కాల్పులు జరపడం, డ్రోన్లతో దాడి చేయడాన్ని ఖండించారు. ఈ అంశాన్ని 'చాలా చాలా సీరియస్'గా తీసుకుంటామని స్పష్టం చేశారు. కాల్పుల విరమణ.. ఆ తర్వాత ఉల్లంఘనలపై తీవ్రస్థాయిలో ఆందోళనల తర్వాత శనివారం రాత్రి సుమారు 11 గంటల సమయంలో ఆయన మరోసారి విలేకరుల ముందుకు వచ్చారు. " కొన్ని గంటలుగా కాల్పుల విరమణ ఉల్లంఘనలు మళ్లీ మళ్లీ జరిగాయి. ఇటువంటి ఉల్లంఘనలకు తగిన, సరైన రీతిలో స్పందించే అధికారాలను భద్రతా బలగాలకు ఇచ్చాం. వీటిని చాలా సీరియస్‌గా తీసుకుంటాం. తగిన చర్యలు తీసుకోవాలని పాకిస్థాన్‌ను కోరాం" అని మిస్రి తెలిపారు.

## బెంగుళూరు చేరుకున్న వీరజవాన్ భౌతికకాయం

➢ మొదటి పేజీ తరువాయి

పాక్ జరిపిన కాల్పుల్లో మరణించిన నేపథ్యంలో అధికారిక, సైనిక లాంఛనాలతో జరిగే అంత్యక్రియలకు డిప్యూటీ- సీఎం, మంత్రులు లోకేష్, అనిత హాజరుకానున్నారు. ముందుగా మురళీ నాయక్ భౌతికకాయానికి నివాళి అర్పించి, కుటు-ంబసభ్యులను పరామర్శించిన అనంతరం అంత్యక్రియల్లో పాల్గొననున్నారు. డిప్యూటీ- సీఎం, మంత్రుల రాక నేపథ్యంలో కల్లితండాలో యుద్ధ ప్రాతిపదికన అంత్యక్రియలకు అధికారులు ఏర్పాట్లు- చేస్తున్నారు. అలాగే అంత్యక్రియల్లో కేంద్ర మంత్రులు, రాష్ట్ర మంత్రులు, వీఐపీలు పాల్గొననున్నారు. వీఐపీల రాకతో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు- చేస్తున్నారు. వీర జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మేనల్లుడు దేవినేని ధర్మతేజ పరామర్శించారు. ఈ సందర్భంగా జవాన్ తల్లిదండ్రులకు ఒక నెల వేతనం ఆర్థిక సాయం చెక్‌ను ధర్మతేజ అందజేశారు. మురళీ నాయక్ కుటు-ంబానికి అన్ని విధాలా అండగా ఉంటామంటూ కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. అలాగే మురళీనాయక్ కుటు-ంబాన్ని మహారాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి ఉదయ్ సమంత్ పరామర్శించారు. మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఏక్నాథ్ షిండే వీడియో కాల్ ద్వారా మురళీ నాయక్ తల్లిదండ్రులను పరామర్శించారు. వీర జవాన్ విగ్రహాన్ని మురళి నాయక్ జన్మస్థలమైన ముంబైలో ఏర్పాటు- చేస్తామని ఈ సందర్భంగా మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. మరోవైపు ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా జమ్మూ కశ్మీర్ యుద్ధ భూమిలో పోరాడుతూ అసువులు బాసిన తెలుగు జవాన్ మురళీ నాయక్‌కు హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ అండగా నిలిచారు. జవాన్ కుటుంబానికి తన వంతుగా ఆర్థిక సాయం అందజేశారు. ఒక నెల జీతాన్ని మురళీనాయక్ కుటుంబానికి ఇస్తున్నట్లు- ప్రకటించారు. ఈనెల 12న మురళీ నాయక్ స్వగ్రామానికి ఎమ్మెల్యే బాలయ్య వ్యక్తిగత కార్యదర్శులు వెళ్లనున్నారు. ఈ సందర్భంగా జవాన్ కుటుంబ సభ్యులను పరామర్శించి.. ఆపై బాలయ్య ప్రకటించిన నగదును వారికి అందిజేయనున్నారు.

## దేశమే ముందు

రెండు దేశాల మధ్య కాల్పుల విరమణ ప్రకటన ఈ సమావేశం జరిగే సమయంలో రావడం శుభపరిణామం. కాల్పులు విరమిద్దామని పాకిస్థాన్ కోరడంతో భారత్ అంగీకరించింది. కేంద్రం ఏ నిర్ణయం తీసుకున్నా తెలుగుజాతి అండగా ఉంటుంది." అని చంద్రబాబు అన్నారు.

### ఐక్యత చాటుదాం: పవన్ కల్యాణ్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ మాట్లాడుతూ.. దేశానికి కష్టమొస్తే అందరం ఐక్యంగా ఉంటామని చాటేందుకే ఈ సమావేశం నిర్వహిస్తున్నామని అన్నారు. "కష్టకాలంలో అందరూ ఐక్యంగా ఉండటమే మన బలం. ఏదైనా సమస్య వస్తే దేశంలో ప్రతి ఒక్కరూ కులమతాలకు అతీతంగా ముందుకొస్తారు. అదే ఈ దేశ గొప్పతనం. ఎదుటివారు దాడి చేస్తే వాటిని ఎదుర్కోనేందుకు యుద్ధం తప్పదు. మన సైన్యానికి మనమంతా అండగా ఉండాలి." అని తెలిపారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ.. "ఏ మహిళలను ముష్కరులు కన్నీళ్లు పెట్టించారో అదే మహిళాశక్తిని ప్రపంచానికి చాటేందుకు ఇద్దరు మహిళా అధికారులను ముందుపెట్టి పాకిస్థాన్‌పై పోరు నడిపించడం గర్వించదగ్గ విషయం." అని అన్నారు.

### త్యాగాలు చిరస్మరణీయం: గవర్నర్

అన్ని మతాలవారు కేంద్ర ప్రభుత్వానికి, సైన్యానికి సంపూర్ణ మద్దతు ప్రకటించడం చాలా సంతోషకర పరిణామమని గవర్నర్ అబ్దుల్ నజీర్ అన్నారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన వారి త్యాగాలు చిరస్మరణీయమని తెలిపారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు. డీజీపీ హరీశ్ కుమార్‌గుప్తా.. భద్రతాదళాల సన్నద్ధతను వివరించారు. పాక్ కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీ నాయక్‌కు మౌనం పాటించి నివాళులర్పించారు.

### జాతీయ రక్షణ నిధికి అయ్యన్న విరాళం నెల జీతం రూ.2.17లక్షలు అందజేసిన స్పీకర్

జాతీయ రక్షణ నిధికి తన నెల వేతనం రూ.2.17లక్షలను విరాళంగా(ఆన్‌లైన్‌లో) అందజేసినట్టు ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడుతున్న వీర జవాన్ల సంక్షేమానికి తన వంతు సాయంగా అందజేసినట్లు చెప్పారు. ఉగ్రవాద నిర్మూలనకు దేశ సాయుధ దళాలు చేస్తున్న పోరాటం ప్రతి భారతీయుడిలోనూ స్ఫూర్తిని రగిలిస్తోందని ఆయన పేర్కొన్నారు.

## భారత సైనికులకు మద్దతుగా సంఘీభావ ర్యాలీ

మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

భారతదేశ సైనికులు పాకిస్తాన్ తో యుద్ధం చేస్తున్న సందర్భంలో డాక్టర్ ఏ ఎస్ రావు నగర్ డివిజన్ పరిధిలో జమ్మిగడ్డ సంఘీభావ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఆపరేషన్ సిందూర్ కు మద్దత్తుగా ర్యాలీగా సైనికులకు సంగీబావ ప్రదర్శన చేయడం జరిగింది. జమ్మిగడ్డ 18 కాలనీ ల ప్రజలు సాయంత్రం 6:30 గంటలకు జై జవాన్ కమాన్ నుండి ఎన్టీఆర్ కూడలి వరకు జై భారత్ జై హిందు అంటూ నినాదాలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో పెద్ద సంఖ్యలో కాలనీ వాసులు పాలొగొన్నారు.




## కాల్పుల విరమణకు ఇరు దేశాలు అంగీకరించాయి

➢ మొదటి పేజీ తరువాయి ఓ పోస్ట్ పెట్టారు. అమెరికా మధ్యవర్తిత్వంలో రాత్రంతా సుదీర్ఘంగా చర్చలు జరిగాయి. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టేందుకు భారత్, పాక్ అంగీరించాయి. సరైన సమయంలో ఇరు దేశాలు విజ్ఞతతో, తెలివిగా వ్యవహరించాయి. అందుకు ధన్యవాదాలని ట్రంప్ తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఈ విషయాన్ని భారత్, పాక్ వేర్వేరు ప్రకటనల్లో ధ్రువీకరించాయి. ట్రంప్ పోస్ట్ చేసిన కాసేపటికే అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో సైతం ఇదే తరహా ప్రకటన చేశారు. భారత్, పాక్ మధ్య కాల్పుల విరమణ ఒప్పందం కుదిరిందని పేర్కొన్నారు. భారత్, పాక్ ప్రధానులు నరేంద్రమోదీ, షెహబాజ్ షరీఫ్, భారత విదేశాంగ శాఖ మంత్రి జైశంకర్, పాక్ చీఫ్ ఆఫ్ ఆర్మీ స్టాఫ్ అసిమ్ మునీర్, ఇరు దేశాల జాతీయ భద్రతా సలహాదారులు అజిత్ డోభాల్, అసిమ్ మాలిక్‌లతో మాట్లాడినట్లు- చెప్పారు. తాను, అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇందుకు సంబంధించిన చర్చల్లో పాల్గొన్నామని పేర్కొన్నారు.

## ఉగ్రవాదంపై పోరులో భారత్‌కు రష్యా అండ

➢ మొదటి పేజీ తరువాయి

ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని తెలిపింది. ఈ క్రమంలో సంప్రదింపుల పక్రియలో ఉన్న మిలిటరీ ఆర్డర్లను వెంటనే అందజేస్తామని హామీ ఇచ్చినట్లు పేర్కొంది. భిన్న రూపాల్లో ఉన్న ఉగ్రవాదంపై పోరాడుతున్న మనకు పూర్తి మద్దతు ఇస్తామని రష్యా హామీ ఇచ్చింది. ఇప్పటికే అమల్లో ఉన్న ఒప్పందాల ప్రకారం ఇరు దేశాల మధ్య సహకారం కొనసాగుతుందని రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పేర్కొన్నారు. రష్యా విజయోత్సవాల్లో ఆయన భారత్ పరతినిధిగా పాల్గొన్నారు. పుతిన్‌నుకలిసి అభినందనలుతెలిపారు. మాస్కో పర్యటన ముగించుకొని భారత్‌కు బయలుదేరిన ఆయన అక్కడ మీడియాతో మాట్లాడారు. మాస్కోలో నిర్వహించిన విక్టరీ డే పరేడ్‌లో భారత్ తరపున రక్షణశాఖ సహాయమంత్రి సంజయ్ సేథ్ పాల్గొన్నారు. అనంతరం రష్యా రక్షణశాఖ సహాయ మంత్రి అలెగ్జాండర్ ఫోమిన్‌తో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. గతంలో రూపొందించుకున్న నిబంధనలు, వరుస సంప్రదింపుల ద్వారా సంబంధాలను మరింత బలోపేతం చేసుకునేందుకు ఇరుపక్షాలు అంగీకరించాయి. సీమాంతర ఉగ్రవాదంపై చేస్తున్న పోరాటానికి మద్దతు ప్రకటించడంపై రష్యాకు భారత్ ధన్యవాదాలు తెలిపింది.

## తారలు దిగి వచ్చిన వేళ

చేతబూని అద్భుత ప్రదర్శన చేశారు. జాతీయ జెండా కనిపించిన ప్రతిసారీ ప్రేక్షకులంతా 'జై భారత్' అంటూ నినాదాలు చేశారు. మరోవైపు మిస్‌వరల్డ్ పోటీల ప్రారంభ సమావేశంలో లాటిన్ అమెరికా దేశాల పోటీదారులు తమ ఆహార్యంతోపాటు ఆయా దేశాల సంస్కృతి, సంప్రదాయ వేషధారణలతో ఆకట్టుకున్నారు.

### పోటీలను ప్రారంభించిన సీఎం రేవంత్..

గచ్చిబౌలిలో మిస్‌వరల్డ్-2025 పోటీలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాజరై ప్రారంభించారు. కార్యక్రమాన్ని ప్రారంభించాలని సీఎం రేవంత్ ప్రకటించగానే.. పోటీదారులంతా ఒకే వేదికపై నిలబడగా.. మిస్ వరల్డ్ గీతాలాపన చేశారు. కార్యక్రమంలో మిస్‌వరల్డ్ క్రిస్టినా, మిస్ వరల్డ్ సీఈవో జూలియా మోర్లీ, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్, పర్యాటక శాఖ ముఖ్య కార్యదర్శి జయేశ్‌రంజన్, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, పర్యాటక సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, క్రీడల సలహాదారు జితేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ధర్మారం కర్షల్ గడ్డ నుండి బిల్యా నాయక్ తండ వరకు బీటీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు.గిరిజన ప్రాంత వాసులు ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడంతో సంతోషం వ్యక్తం చేసారు.తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వస్తున్నాయా అని అడిగిన ఎమ్మెల్యే కు మహిళలు బియ్యం వస్తున్నాయి.చాలా బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

## చర్లపల్లిలో రేస్కు చేసి వృద్ధురాలిని కాపాడిన ఫైరేస్టేషన్ సిబ్బంది

### సిబ్బందిని అభినందించిన అధికారులు, కాలనీవాసులు



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి అపదలో ఉన్న ప్రజలకు సేవలు అందించేందుకు అగ్నిమాపకశాఖ ఎప్పుడు ముందుంటుందని చర్లపల్లి ఫైర్ స్టేషన్ అధికారి కె.చంద్రశేఖర్ తెలిపారు. అపదలో ఉన్న వృద్ధురాలును రెస్కు చేసి చర్లపల్లి ఫైర్ స్టేషన్ సిబ్బంది కాపాడారు. వివరాల్లోకి వెలితే చర్లపల్లి శిల్పానగర్ కాలనీలో జానకి(72) పిల్లలు విదేశాల్లో ఉండటంతో అపార్ట్మెంట్లో 5వ అంతస్తులో ఒంటరిగా ఉంటుంది. శనివారం గదిలోకి వెల్లిన జానకి డోర్ లాక్ చేసుకుని తన పని చేసుకుంటుండగా కాలుకు దెబ్బ తగిలి గదిలో పడి ఉంది. డోర్ గడియ తీయలేక బయటకు రాలేక ఒంటరిగా ఉండిపోయింది. పక్కన ఉన్నవాళ్లకు ఫోన్ చేసి తన పరిస్థితిని వివరించింది. కాలనీవాసులు చర్లపల్లి ఫైర్ స్టేషన్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ఫైర్ అధికారి చంద్రశేఖర్ అధ్వర్యంలో సిబ్బంది అపార్ట్మెంట్ వద్దకు చేరుకుని రేస్కు చేసి గది వెనక నుంచి లోనికి వెల్లి వృద్ధురాలిని బయటకు తీసుకువచ్చారు. రిస్క్యూ చేసిన ఫైర్ మెన్ నవాజ్ రెడ్డి, శ్రీనివాస్, మురిగేనష్, డ్రైవర్ అపరేటర్ నవీన్ రెడ్డి, హోంగార్డ్ సంజయ్ లను కాలనీవాసులు, ఫైర్ అధికకారులు అభినందంచారు.

## డిగ్రీ లో ఫెయిల్ .. మనస్థాపం చెంది యువకుడు ఆత్మహత్య..



మన ప్రగతి న్యూస్/కేసముద్రం :డిగ్రీ ఫెయిల్ అయినందున మన స్థాపం చెంది యువకుడు ఆత్మ హత్య చేసుకున్న ఘటన కేస ముద్రంలో చోటుచేసుకుంది.. కేసముద్రం ఎస్ఐ. మురలీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆవుసుల తండా, భూక్య రాం గ్రామానికి చెందిన జాటోతు వాల్య కుమారుడు జాటోతు మోహన్ (22) గతంలో డిగ్రీ పూర్తి చేసి ఇప్ప టికీ ఇంకా కొన్ని సబ్జెక్టులు బ్యాక్ లాక్స్ ఉండగా .. మనస్తాపంతో ఈనెల 6 న సాయంత్రం గడ్డి మందు తాగాడు. అదే రోజు చికిత్స నిమిత్తం హాస్పిటల్ లో చేర్పించగా.. ఈనెల10 వ తేదీ శనివారం మృతి చెందారు. మోహన్ తండ్రి వాల్య ఫిర్యాదు మేరకు కేసముద్రం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని కేసముద్రం ఎస్ఐ.మురలీధర్ తెలిపారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
ఆదివారం
11.05.2025

# భారత సైనికులకు ఆ భగవంతుడు మరింత శక్తినివ్వాలి



మన ప్రగతి న్యూస్/ సిద్దిపేట జిల్లా ప్రతినిధి.

చిరకాల ప్రత్యర్థి అయినా పాకిస్తాన్‌తో యుద్ధం చేస్తున్న భారత సైనికులకు ఆ భగవంతుడు అండగా తోడుగా నిలిచి వారికి మరింత శక్తిని ఇవ్వాలి అని సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ అన్నారు. సిద్ధిపేటలోని శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 మంది డైరెక్టర్లు గా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా సిద్ధిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ పట్టణ అధ్యక్షుడు అత్తు ఇమామ్ మాట్లాడుతూ పహల్గామ్ లో పర్యటనకు వెళ్లిన టూరిస్టులపై నిర్ధాక్షణంగా పాకిస్తాన్ కు చెందిన ఉగ్రవాదులు కాల్పులు జరపడం అమానుషం అని అన్నారు. వారిని భారత సైనికులు విడిచి పెట్టవద్దని అన్నారు. శాంతియుతంగా ఉన్న భారతదేశాన్ని పాకిస్తాన్ కావాలని రెచ్చగొట్టేలా చేస్తుంది అని అన్నారు. పాకిస్తాన్ చేస్తున్న కవ్వింపు చర్యలకు భారత సైనికులు గట్టి గుణపాఠం చెప్తున్నారు అని అన్నారు. ఇదే స్ఫూర్తితో శత్రువులను ఏరి పారాయాలని భారతదేశం మొత్తం సైనికులకు అండగా నిలుస్తుంది అని అన్నారు. శ్రీ వెంకటేశ్వర దేవాలయంలో నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన డైరెక్టర్లు దేవాలయ అభివృద్ధికి పాటుపడాలి అని అన్నారు. ఈనెల 17 నుండి 23 వరకు జరగనున్న బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలి అని అన్నారు. బ్రహ్మోత్సవాలకు శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి హాజరు అవుతున్నారు అని పార్టీలకు అతీతంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముద్దం లక్ష్మి గంప మహేందర్ రావు బొమ్మల యాదగిరి మార్క సతీష్ గౌడ్ మార్క పద్మ కవిత సాంబమూర్తి వెంకటేశ్వర దేవాలయం డైరెక్టర్లు తదితరులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## నాయబ్రాహ్మణులకు ఇఎస్ఐ కార్డుల అందజేత..



మన ప్రగతి న్యూస్ / కాప్రా ప్రతినిధి

చర్లపల్లి డివిజన్ కుషాయిగూడ నాయి బ్రాహ్మణ సంఘం వారు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ని శనివారం వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం కార్పొరేటర్ కుషాయిగూడ నాయిబ్రాహ్మణ సంఘం వారికి ఇఎస్ఐ కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు మధుకుంట్ల వినోద్ నాయి, ప్రధాన కార్యదర్శి శివ కుమార్, ట్రెజరర్ రాజు ఏఎంసి డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మండల బిజెపి అధ్యక్షునిగా సాయిరెడ్డి ఎన్నిక



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

పిట్లం మండలం బిజెపి పార్టీ అధ్యక్షుడు గా సాయి రెడ్డి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు బిజెపి నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సాయి రెడ్డి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల బిజెపి అధ్యక్ష పదవి ఇచ్చిన జిల్లా కార్యవర్గ సభ్యులకు రుణపడి ఉంటానని తాను మండలంలోని బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేస్తాననిసాయి పేర్కొన్నారు. జిల్లా అధ్యక్షులు చిన్న నీలం రాజు, మాజీ ఎమ్మెల్యే అరుణతార, మాజీ ఎంపీ బిబిపటేల్, జిల్లా జనరల్ సెక్రెటరీ రాము కు ధన్యవాదాలు తెలియజేశారు.

## టిఎల్ పేట ఉపాధి హామీ కూలీలు వీర జవాన్ మురళి నాయక్‌కు ఘన నివాళులు



మన ప్రగతి న్యూస్ /ఏన్కూర్:

ఏన్కూరు మండలం, తూతక లింగన్నపేట గ్రామానికి చెందిన ఉపాధి హామీ కూలీలు, భారత్–పాక్ సరిహద్దు ఉద్రిక్తతల సమయంలో యుద్ధభూమిలో వీరమరణం పొందిన సైనికుడు మురళి నాయక్‌కు శనివారం ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఉపాధి హామీ కూలీలు మురళి నాయక్ సంతాప సూచికగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ (ఎఫ్ఏ)తో పాటు ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు. భారత్ మాతాకీ జై, జై జవాన్ అంటూ నినాదాలు చేస్తూ,భారత ప్రభుత్వానికి మరియు భారత సైన్యానికి తమ పూర్తి మద్దతును ప్రకటించారు. మురళి నాయక్ దేశ రక్షణ కోసం చేసిన త్యాగాన్ని కొనియాడారు.

## అమన్ జిమ్ నాలుగో వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని అమన్ జిమ్ ఫిట్నెస్ సెంటర్ నాల్గవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని,కేక్ కట్ చేసి జిమ్ ట్రేట్నర్ సయ్యద్ అస్లాంను శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడువేసనలకు బానిస కాకుండా,మానసికంగా శారీరకంగా ఉండడానికి వ్యాయామం చాలా అవసరమని ఇలాంటి జిమ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు షేక్ హమీద్ పాషా,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజహర్ తదితరులు పాల్గొన్నారు.

## కేటిఆర్‌కి గజమాలతో ఘన స్వాగతం పలికిన

- బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు పోట్రు ప్రవీణ్



మన ప్రగతి న్యూస్/ ఖమ్మం జిల్లా స్టాపర్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ , మాజీ ఐటీ శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)కు తల్లాడ ప్రజానీకం ఘన స్వాగతం పలికింది. డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు కాంస్య విగ్రహావిష్కరణకు తల్లాడ విచ్చేసిన కేటీఆర్ కు పోట్రు ప్రవీణ్ గజమాలవేసి ఘన స్వాగతం పలికారు. పోట్రు ప్రవీణ్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ, కోయ నృత్యాలు, తీన్మార్ డప్పులు, గిరిజన జనాలతో ఊరేగింపు,అడుగడుగునా జననీరాజనంతో మండు వేసవిలో సైతం తడిసి ముద్దయ్యారు కేటీఆర్. తీన్మార్ డప్పులు, కోయ నృత్యాలు, గిరిజనుల సాంప్రదాయ నాట్యాలతో తల్లాడ నుండి మిట్టపల్లి వరకు కోలాహలం గా సాగింది కేటీఆర్ ర్యాలీ. సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య ఆధ్వర్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడ మండలం మిట్టపల్లికి విచ్చేసిన కేటీఆర్ కు బీఆర్ఎస్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు నీరాజనం పలికారు. ప్రజలు చూపించిన ప్రేమాభిమానాలకు కేటీఆర్ మంత్రముగ్ధుడయ్యారు.

## దేశం సంరక్షణ కొరకు హెూమం, యజ్ఞం

- వీర జవాన్ల ఆత్మ స్థైర్యాన్ని పెంపొందింప చేయడం కొరకు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్



మన ప్రగతి న్యూస్ /కాప్రా ప్రతినిధి

దేశం కోసం ధర్మం కోసం దేశ సమైక్యత పరిరక్షణ కొరకు ఆపరేషన్ సింధూర్ విజయవంతం కొరకు ఉగ్రవాదులను మట్టు పెట్టడం కొరకు భారతదేశ శక్తిని చాటటం కొరకు వీర జవాన్ల ఆత్మ స్థైర్యాన్ని పెంపొందింప చేయడం కొరకు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పల్ మాజీ శాసనసభ్యులు ఎన్ వి ఎస్ ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం రామంతపూర్ లో సుదర్శన, నరసింహ, హెూమం తో పాటు సుదర్శన చక్రం, నరసింహ చక్ర యజ్ఞం వేద పండితులు, రిత్వికులు, విజయవంతంగా నిర్వహించడం జరిగింది.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్



మన ప్రగతి న్యూస్/ఖమ్మం జిల్లా స్టాపర్

ఖమ్మం జిల్లా వేంసూరు మండల పరిధిలోని భీమవరం గ్రామంలో సుమారుగా 200 మంది ఉపాధి హామీ కూలీలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పాకెట్లు, బిస్కెట్లు, అరటి పండ్లు మరియు రెండు కూలింగ్ వాటర్ క్యాన్లు ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దయానంద్ మాట్లాడుతూ ఉపాధి హామీ పనిచేసే కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొన్ని జాగ్రత్తలు తగు తీసుకోవాలని పని ప్రదేశంలో నీడ, మంచినీరు,ఫస్ట్ ఎయిడ్ కిట్లు దగ్గరలో ఉంచుకోవాలి.అదేవిధంగా వేసవిలో ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు,పని సమయంలో నీడ ఉండేలా చూసుకోవాలి.తగినంత నీరు అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## వడ్ల కుప్పకి నిప్పంటించిన గుర్తుతెలియని వ్యక్తులు

- నాలుగు ఎకరాల ఆస్తి నష్టం



మన ప్రగతి న్యూస్/వీణవంక

వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన మహేందర్ పొలాన్ని కౌలుకు తీసుకొని వరి ధాన్యాన్ని పండించాడు. పంట చేతికి వచ్చిన తదుపరి వడ్ల ని కుప్పగా పోసి వాటి శాంపిల్ చూపెట్టేందుకు వెళ్లగా గుర్తు తెలియని వ్యక్తులు నిప్పంటించారు . దాదాపు 40 వేల రూపాయల విలువచేసే ధాన్యము పూర్తిగా కాలిపోయింది . రైతు ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

## విద్యుత్ లైన్ శాశ్విత పరిష్కారం

- అధికారులకు కృతజ్ఞతలు చెప్పిన ఆకారపు అరుణ్ పటేల్



మన ప్రగతి న్యూస్/ కాప్రా ప్రతినిధి

రాంరెడ్డి నగర్ నూతన ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రాకేష్ ఇరుపాటి ని మర్యాదపూర్వకంగా వారి నివాసం నందు కలవడం జరిగింది రాకేష్ పటేల్ రాంరెడ్డి నగర్ స్ట్రీట్ నెంబర్ 2,3 మధ్య గల విద్యుత్ లైన్ సమస్యపై ఎన్నో ఏళ్ళు గా రాంరెడ్డి నగర్ లో ప్రమాదస్తాయి కి క్రిందికి వేలాడుతున్న విద్యుత్ తీగలు కాలనీ వాసుల ఉప్పల్ నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆకారపు అరుణ్ పటేల్ మరియు రామ్ రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రాకేష్ ఇరుపాటి యొక్క దృష్టి కి తీసుకొచ్చిన సందర్భంగా సంబంధిత విద్యుత్ ఏడి ఏఈ, అధికారులతో మాట్లాడి వెంటనే రామ్ రెడ్డి నగర్ స్ట్రీట్ నెంబర్ 2 కి విద్యుత్ లైన్ మాన్ వెంకటేష్ సమస్యను చూసి విద్యుత్ అధికారులతో మాట్లాడి సమస్య గురించి వివరించారు. విద్యుత్ తీగలను కొత్త తీగలను ఎత్తు గా లాగించి ఎటువంటి ప్రమాదానికి గురి కాకుండా చేశారు. శాశ్విత సమస్యను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్, హబ్సిగూడ డివిజన్ యువజన కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ భాను, కోదండ రామాలయం డైరెక్టర్ మల్లయ్య, మహేష్, నవీన్, అశోక్, సందీప్, భాస్కర్, నగేష్ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా కాసుల ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు



మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంజాల ప్రవీణ్ గౌడ్,గణేష్ గౌడ్,సామల ప్రవీణ్ రెడ్డి,పల్ల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇవ్వాళ బడి రేపటి దారి చూపే పిల్లల భవిష్యత్తుకు ఒడి

- ప్రతి ఒక్క ప్రభుత్వ ఉద్యోగి తమ పిల్లలను ప్రభుత్వ బడిలలో చదివించి పాఠశాలలను కాపాడండి
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పెంపుదల కోసం గ్రామస్తులతో,అఖిలపక్ష నాయకులతో సమావేశం



మన ప్రగతి న్యూస్ /రామన్నపేట:

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం కొమ్మాయిగూడెం గ్రామంలో విద్యార్థులు నమోదు పెంపుదల కోసం గ్రామస్తులతో,అఖిలపక్ష నాయకులతో సమావేశం శనివారం నిర్వహించడం జరిగింది.బడిబాట కార్యక్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలందరూ స్థానిక ఉన్నత పాఠశాలలో నమోదు చేసుకోవాలని ఈ పాఠశాలలోనే విద్యాభ్యాసం కొనసాగించాలని తీర్మానించడమైనది . దీనికి అందరూ అంగీకారం తెలిపి బడిలో ఎన్రోల్మెంట్ పెంచే విధంగా కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం మురళీధర్ ఉపాధ్యాయులు సఫియా బేగం,విజయ వెంకన్న, శ్రీనివాస్ రెడ్డి,శ్రీనివాసచారి,నాయకులు కృష్ణగౌడ్, కాటమయ్య, మల్లేశం, రవీందర్, నరేష్, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు

జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
RNI-TEL/2014/56375
తెలుగు జాతీయ దిన పత్రిక
ఆదివారం
11.05.2025

# అధికారుల నిర్లక్ష్యంతో నిరుపయోగంగా వైకుంఠ రథం

**సిపిఎం పార్టీ మండల సహాయ కార్యదర్శి వడ్లూరికిషోర్**



మన ప్రగతి న్యూస్ / జమ్మికుంట టౌన్

జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలకు ఉపయోగపడే వైకుంఠ రథం అధికారుల నిర్లక్ష్యం వలన ఉపయోగం లేకుండా పోతుందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సి పి ఎం మండల సహాయ కార్యదర్శి వడ్లూరి కిషోర్ అన్నారు. స్థానిక ఎంపీడీవో ఆఫీస్ వద్ద ఉన్న వైకుంఠ రథాన్ని చూసి అనంతరం మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆరు సంవత్సరాల క్రితం సుమారు ఏడు లక్షల రూపాయలతో కొనుగోలు చేసిన వైకుంఠ రథం స్థానిక అధికారుల నిర్లక్ష్యం వలన ఉపయోగా పడకుండా తుప్పు పట్టి పోతుందని పేర్కొన్నారు. లక్షలు పెట్టి కొనుగోలు చేసిన వైకుంఠ రథం ప్రజలకు అందుబాటులో ఉంచకుండా పేద ప్రజల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యం వల్లనే జరిగిందని సంబంధిత జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూసి నిర్లక్ష్యం చేసిన అధికారులపై శాఖా పరమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నంత అధికారులకు ఈ సందర్భంగా తెలియజేయడం జరుగుతుంది అని అన్నారు.

## నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



మన ప్రగతి న్యూస్/ములకలపల్లి

అశ్వారావుపేట నియోజకవర్గంలో అశ్వారావుపేట అచ్యుతాపురం తిరుమలకుంట కావడిగుండ్ల పార్కలగండి గ్రామాలలో నూతనంగా నిర్మించబోయే విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ప్రారంభోత్సవ ఆవిష్కరణలు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతన నారంవారిగూడెం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. నూతన సబ్‌స్టేషన్‌ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సదుపాయం లభించనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు జిల్లా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు , వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ముఖ్య నాయకులు అశ్వరావుపేట నియోజకవర్గ ఐదు మండల అధ్యక్షులు తుమ్మ రాంబాబు, తాండ్ర ప్రభాకర్,మాదిశెట్టి సత్య ప్రసాద్, వనమా గాంధీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు మరియు మాజీ జడ్పీటీసీ బత్తుల అంజి బాబు, ఐదు మండలాల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తాసిల్దార్



మన ప్రగతి న్యూస్/కేసముద్రం:

మండలంలోని కాట్రపల్లి, ఉప్పరపల్లి,మహమ్మద్ పట్నం, కల్వల,తాళ్లపూస పల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కేసముద్రం తాసిల్దార్ రాగం ఎర్రయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎర్రయ్య మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల నుంచి 22 లారీలు,6 ట్రాక్టర్ల ధాన్యాన్ని మిల్లులకు తరలించామన్నారు. మండలంలోని 13 మిల్లులకు వివిధ మండలాల నుంచి 53 లారీల ధాన్యం వచ్చిందన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు,సిబ్బందికి,రైతులకు సూచనలు చేశారు.

## దేశం కోసం సరిహద్దులలో యుద్ధం చేస్తూ వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్

మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

వేంసూరు మండలం–భీమవరం గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన దేశభద్రత కోసం సరిహద్దుల్లో పోరాడుతూ వీరమరణం పొందిన జవాన్ తెలుగు రాష్ట్రాల ముద్దుబిడ్డ ఎం. మురళీనాయక్ కి చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో వేంసూరు మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాకర చంద్రశేఖర్ రెడ్డి, ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి, వేంసూరు మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## నేడు ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పైలాన్‌కు పలాభిషేకం



కామారెడ్డి ప్రతినిధి మన ప్రగతి న్యూస్

ప్రాణహిత చేవెళ్ల పైలెన్ ప్రాజెక్టుకు పాలాభిషేకం చేయనున్నట్లు జిల్లా ఎన్ఎస్ యు ఐ అధ్యక్షుడు ఐరన్ సందీప్ తెలిపారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ప్రాణహిత చేవెళ్ల సుజల స్రవంతి ప్యాకేజీ 20 21 22 లను పూర్తి చేయడం కోసం ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ కృషితో 23.15 కోట్ల నిధులను విడుదల చేయించారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తాలో గల ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పైలాన్ కు పాలాభిషేకం నిర్వహించడం జరుగుతున్నందున రైతులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు అనుబంధ సంఘాల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నాం.

## నూతన వధూవరులకు ఆశీర్వదించిన వివిధ పార్టీ నాయకులు



మన ప్రగతి న్యూస్/ఏన్కూరు:

ఏన్కూరు మండలం, గార్ల ఒడ్డు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ ప్రాలపోలు వర శంకర ప్రసాద్, రేణుక దంపతుల పెద్ద కుమారుడు వంశీకృష్ణ–సృజనా నూతన దంపతుల కళ్యాణ మహోత్సవంలో వివిధ పార్టీ నాయకులు పాల్గొని. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు మండల మాజీ ఎంపీపీ ముక్తి వెంకటేశ్వర్లు, నాయకులు వాసిరెడ్డి నాగేశ్వరరావు, గిద్ద గిరి సత్యనారాయణ, నల్లమల్ల శివకుమార్, బీజేపీ నాయకుడు దేవేందర్, కొవ్వూరు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షులు పి వి రావు 73వ జయంతి వేడుకలు

- ఘనంగా నిర్వహించిన సత్తుపల్లి మాలమహానాడు నాయకులు.



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

ఖమ్మంజిల్లా సత్తుపల్లి లోని అంబేద్కర్ సెంటర్ లో పి వి రావు 73 వ జయంతి వేడుకలు మాల మహానాడు నాయకులు ఘనంగా నిర్వహించారు. చిత్ర పటానికి పూల దండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జైభీమ్ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమం లో పిల్లి మల్లిఖార్జున్, నాగరాజు,కృష్ణ మాట్లాడుతూ. పి వి రావు చరిత్ర ను తెలుసుకోవడం మన బాధ్యత అన్నారు. అతనొక సామాజిక సైనికుడని, నిరంతరం అంబేద్కరిజాన్ని నిలబెట్టడానికి పరితపించిన యోధుడని,తన జాతికోసం తన ప్రభుత్వ ఉద్యోగాన్ని తృణప్రాయంగా వదులుకుని, కులాల మధ్య అంతరాలను పారదోలడానికి ఉదయించిన వేకువ పొద్దు పి.వి రావు అని అన్నారు. అంబేద్కర్ కొనసీమ జిల్లా అమలాపురం మండలం దేవగుప్త గ్రామంలో 1949 మే 10న జన్మించిన పోతులూరి విఘ్నేశ్వరరావు(పి.వి రావు) ఒక సాధారణ కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి గ్రూప్ వన్ ఆఫీసర్ గా సమాచార పౌర సంబంధాల శాఖలో ఉద్యోగం చేస్తున్న క్రమంలో బలమైన సామాజిక ఉద్యమం ఎస్సీలను వర్గీకరణ చేయాలనీ పోరాటాలు చేస్తూన్న క్రమంలో మాల లకు ఊపిరి ఊదిన నాయకుడు పి వి రావు అని కొనియాడారు. రాజకీయం గా లబ్ది పొందడానికి ఎస్ సి విడగొట్టడానికి చంద్రబాబు పన్నిన పన్నగాన్ని ఎండ గడుతూ, వర్గీకరణ కు వ్యతిరేకంగా అలుపెరుగనిపోరాటం చేసిన యోధుడు పి వి రావు అని కొనియాడారు. ఆయన ఆశయాలు తప్పకుండ సాధిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో సుఖభోగి రాము,బల్లెం చిరంజీవి, విజయ్, యనమల నాగరాజు,పూరేటి.వెంకటేశ్వరావు, జంగం కిరణ్, చవల. ప్రభాకర రావు,పోతురాజు సతీష్,సూర్య గుం ట్రూ పాల్గొన్నారు.

## గోపా జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్



మన ప్రగతి న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి

సూర్యాపేట గౌడ ప్రొఫెషనల్ ఆఫీషియల్స్ జిల్లా అధ్యక్షులుగా బూర రాములు గౌడ్, జిల్లా సలహాదారులు గా,నాతి సవీందర్ గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులుగా చీకూరి కృష్ణ గౌడ్, గోపగాని గిరి గౌడ్, బండి సైదులు గౌడ్,నామాల గురుమూర్తి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా యరగాని లక్ష్మయ్య గౌడ్, జిల్లా సంయుక్త కార్యదర్శులుగా రాపర్తి మహేష్ గౌడ్, భూపతి నారాయణ గౌడ్, దోరెపల్లి రమేష్ గౌడ్, అంతటి వెంకన్న గౌడ్, జిల్లా కోశాధికారిగా ఐతగాని రాంబాబు గౌడ్,ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా మారగాని వెంకన్న గౌడ్,మారగాని శంకర్ గౌడ్, మల్లం రమేష్ గౌడ్, లను గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ జిల్లా కేంద్రంలో ఎస్ ఎల్ ఎస్ స్కూల్లో శుక్రవారం జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో పూర్తి స్థాయి కమిటీని ప్రకటించారు. ఈసీ సభ్యులు గాబూర సుధాకర్ గౌడ్, కొన్నె మంజుల గౌడ్, గుణగంటి సురేందర్ గౌడ్, కొత్త పుల్లయ్య గౌడ్, యమగాని సూర్యంగౌడ్,లు నియమితులయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మాట్లాడుతూ తమపై నమ్మకంతో నియమించిన రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు. గోపా బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు

## అఖండ హరినామ సప్త ముగింపు



మన ప్రగతి న్యూస్/ పిట్లం:

పిట్లం మండల కేంద్రంలోని విఠలేశ్వర ఆలయం వద్ద గత వారం రోజులుగా నిర్వహించిన అఖండ హరినామ సప్త శనివారం వైభవంగా ఆలయ కమిటీ సభ్యులు, వార్కారీలు ముగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు కలశాలతో ఊరేగింపు నిర్వహించి రుక్మిణి పాండురంగ ఉత్సవ విగ్రహాలతో భజనలు చేస్తూ గ్రామంలోని ప్రధాన వీధిలో గుండా తిరుగుతూ స్వామివారి సేవలో పాల్గొన్నారు. అనంతరం ఆలయం వద్ద భక్తులకు సప్త నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు, వార్కారిలు,మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం నూతన కార్యవర్గం ఎన్నిక



మనప్రగతి న్యూస్ /మేడ్చల్ మల్కాజ్గిరి ప్రతినిధి:-

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కీసర మండలంలో ప్రెస్ క్లబ్ ఆఫ్ నాగారం నూతన కార్యవర్గం గురువారం జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఏర్పడింది. క్లబ్ ఆవరణలో నిర్వహించిన ఎన్నికల ప్రక్రియలో సీనియర్ పాత్రికేయుడు శివకుమార్ నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. బొడిగె రజినీకాంత్ జనరల్ సెక్రెటరీగా ఎన్నికవ్వగా, సంతోష్ కుమార్, నరేష్ కుమార్ లు వైస్ ప్రెసిడెంట్ పదవులు చేపట్టనున్నారు. జాయింట్ సెక్రెటరీలుగా బసవరెడ్డి, దినేష్ కుమార్ ఎన్నిక కాగా, గురుమూర్తి, బాలకిషన్ లు కోశాధికారులుగా బాధ్యతలు స్వీకరించనున్నారు. నూతన కమిటీకి కరుణాకర్ గౌడ్, సాయికరణ్, నరసింహ, నరేష్ రెడ్డి, సతీష్ కుమార్, చిత్తారి రాజు సలహాదారులుగా వ్యవహరించనున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు పాత్రికేయులు, శ్రేయోభిలాషులు అభినందించారు. రాబోయే రోజుల్లో ప్రెస్ క్లబ్ మరింత క్రియాశీలకంగా పని చేస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

## ఉత్సవ కమిటీ చైర్మెన్‌ను సన్మానించిన వర్కింగ్ జర్నలిస్టులు



మనప్రగతి న్యూస్/ మంగపేట:

మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మినరసింహ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇటీవల లక్ష్మి నరసింహ స్వామి జాతర ఉత్సవ కమిటీని ఎన్నిక చేశారు. ఎన్నికలో భాగంగా జాతర ఉత్సవ కమిటీ చైర్మన్ గా నూతనంగా ఎన్నికైన ఎర్రంగారి సురేష్ ని మండల వర్కింగ్ జర్న లిస్ట్ కమిటీ సభ్యులు కలసి శు భాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ జర్నలిస్ట్ కమిటీ అధ్యక్షులు కటుకూరి సాంబశివరావు,ఉపాధ్యక్షులు చెట్టుపల్లి స్నేహకుమార్,ప్రధాన కార్యదర్శి పోలసాని శ్రీనివాస్ రెడ్డి,గౌరవ అధ్యక్షులు జానపట్ల జయరాజు,ఈసంపల్లి సురేందర్, పోలూరి సంతోష్,ఉగ్గమల్ల గణేష్,గడ్డం ప్రశాంత్, బోడ ప్రవీణ్,అజరుద్దీన్ పాల్గొన్నారు.

# చెరువులో నుంచి మట్టి తరలిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి




మన ప్రగతి న్యూస్/ సంగెం

అనుమతులకు మించి చెరువుల మట్టిని తీస్తున్నారు.మైనింగ్ అధికారులు వెంటనే విచారణ జరపాలి.ఎంసీపీఐయు మండల కార్యదర్శి కామ్రేడ్ ఎండి ఇస్మాయిల్. సంగెం మండలంలోని గవిచర్ల గ్రామంలో రాయిని కుంట ఈ చెరువు రామచంద్రపురం శివారులో ఉంటుంది ఈ చెరువుల నుండి గత రెండు రోజుల నుండి పెద్దపెద్ద మిషనరీలతో చెరువు మట్టిని తరలిస్తూ చెరువులో పెద్ద పెద్ద గోతులు తీస్తూ మట్టిని తరలిస్తున్నారు ప్రభుత్వ అధికారులకు చెప్పినప్పటికీ కూడా మట్టి తీసుకోవడానికి పర్మిషన్ తీసుకున్నారంటూ అధికారులు చెప్తున్నారు కానీ ఆ చెరువులో నుంచి మట్టి తీస్తున్న క్రమంలో అనుమతులకు మించి మట్టి తీయడం జరుగుతుంది దీనిమీద మైనింగ్ అధికారులు మరి ఎన్ని రోజులకు అనుమతులు ఇచ్చింర్రులు ఎంత మట్టి తీసుకోమని అనుమతులు ఇచ్చిండు వాళ్లకు ఇష్టం వచ్చిన రీతిలో పెద్దపెద్ద గొయ్యిలు తీస్తూ చెరువులకు నీళ్లకు వెళ్ళినప్పుడు పశువులకు ప్రమాదకరంగా ఉంటుంది ఇది ఇప్పటికైనా గమనించి మైనింగ్ అధికారులు ఇకముందు చెరువులో మట్టి తీయకుండా అనుమతులు ఇవ్వకుండా కాపాడాలి దీని వలన చెరువులో నీళ్లు నిలవకుండా ఉండే అవకాశం ఉంటుంది కానీ మైనింగ్ అధికారులు మట్టి మాఫియాకు తోడుగా ఉంటూ వాళ్లకు ఇష్టం వచ్చిన రీతిలో అనుమతులు ఇవ్వడం జరుగుతున్నది. ఇప్పటికైనా ఏదైతే ఈ చెరువుల నుంచి మట్టి తీసుకెళ్లి లో అందులో ఎంతలోతుగా మట్టి తీసుల్లో దానిమీద సర్వే చేసి ఆ మట్టిని తరలించిన వ్యక్తిపై చట్టపరిమే చర్యలు తీసుకొని అక్కడ నడుస్తున్న వాహనాలను వెంటనే మైనింగ్ అధికారులు తమ యొక్క ఆదిలాలకు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరుచున్నాము అలా చేయని పక్షంలో రైతులను గ్రామాల ప్రజలను సమీకరించి ఎక్కడైతే పని జరుగుతుందో ఆ వాహనాలను పనిని అడ్డుకోవడం జరుగు?

# మాతృదినోత్సవ శుభాకాంక్షలు

11th MAY 2025

తన గర్భం నుండి భూమి మీదకి తీస్కుకొచ్చి
లోకాన్ని పరిచయం చేస్తుంది అమ్మ..!
కనులు తెరిచిన క్షణం నుంచి చివరి దుప్పటి కప్పుకొనే వరకు బంధం కోసం కుటుంబం కోసం అందరికి ఆత్మీయత పంచి, అహర్నిశలు కష్టించి, తన ఇంటిని నందనవనం చేస్తుంది అమ్మ..!
నీడలా వెన్నంటే ఉంటూ జ్ఞానాన్ని అందించే
సరస్వతీ దేవిలా పెంచుతుంది అమ్మ..!

గురువులా లోకం పోకడలు, నవసమాజ
నిర్మా ణానికి అవసరమైన అన్ని అర్హతలు
కలిగి ఉన్న ఒక బాధ్యత గల పౌరురాలుగా,
పౌరుడిగా పెంచుతుంది అమ్మ..!
తొలి అడుగు తానై నడిపిస్తు మంత్రిగా,
మార్గదర్శిగా లోపాల్ని సరిదిద్దుతూ మన జీవితానికి పునాదులు ఏర్పరుస్తు పెంచుతుంది అమ్మ..!

పచ్చని చెట్ల మద్య గంతులు వేసే జింకపిల్లలా పెంచుతుంది అమ్మ..!

తరతరాల చరిత్రకు సాక్ష్యం అమ్మ,
అమ్మ లేకపోతే జననం లేదు. అమ్మ లేకపోతే గమనం లేదు. అమ్మ లేకపోతే సృష్టిలో జీవం లేదు. అమ్మ లేకపోతే అసలు సృష్టే లేదు".. కంటిపాపలా కాపాడే అమ్మకి మాతృ దినోత్సవ శుభాకాంక్షలతో



**శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.**
**యాదాద్రి భువనగిరి జిల్లా,**
**తెలంగాణ రాష్ట్రం.**

## నిండు ప్రాణానికి రక్షణ 'హెల్మెట్'

కరీంనగర్ : ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవటం... రోడ్లపై అతివేగంగా ర్యాష్ డ్రైవింగ్ చేయడం... మద్యం మత్తులో... సెల్‌ఫోన్ డ్రైవింగ్.. ట్రిపుల్ రైడింగ్, మైనర్ల రైడింగ్, అతివేగంగా వాహనాలు నడపటం, విన్యాసాలు చేయడం... కారణాలేమైనప్పటికీ బలయ్యేది అమాయకప్రాణాలే... ఇంటి నుంచి వెళ్లిన కుటుంబ సభ్యులు తిరిగి ఇంటికి క్షేమంగా వస్తారా? అని ఎదురుచూసే పరిస్థితులు నేడు నెలకొన్నాయి. క్షేమంగా వెళ్లి లాభంగా రండి అనేది ఒకప్పటి మాట... లాభం మాట దేవుడెరుగు... క్షేమంగా ఇంటికి చేరితే అదే పదివేలు అని కుటుంబ సభ్యులు ప్రార్థిస్తున్నారు. రోజూ ఏదో ఒక చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి... నిండుప్రాణాలు గాల్లో కలుస్తూనే ఉన్నాయి... రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా ద్విచక్రవాహనదారులే ప్రాణాలు కోల్పోతున్నారు. ఇందులో తలకు గాయాల కారణంగా మరణించేవారి సంఖ్య ఎక్కువగా ఉంటున్నది. హెల్మెట్ వాడకపోవటం వల్లనే ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి. హెల్మెట్‌వాడకంపై వాహనదారులకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత పోలీసు, రవాణాశాఖపై ఉన్నది.

## పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు



సిరిసిల్ల , మే 10 : జిల్లాలో నిర్వహించే పాలిసెట్ పరీక్షలకు పకడ్బందీగా ఏర్పాట్లతో పాటు ప్రతి పరీక్ష కేంద్రంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అదేశించారు. సిరిసిల్ల కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివా రం పాలిసెట్ నిర్వహణపై సంబంధిత అధి కారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఈనెల 13న నిర్వహించే పాలిసెట్ నిర్వహణలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాల న్నారు. పాలిటెక్నిక్ డిప్లమా కోర్సుల్లో ప్రవేశా నికి విద్యార్థులకు జరిగే పరీక్షలు ఉదయం 11గంట నుంచి మధ్యాహ్నం 1.30 గంటలకు వరకు టీజీ పాలిసెట్ సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేయాలన్నారు. జిల్లాలో పాలిసెట్ నిర్వహణ కోసం 7 కేంద్రాలను ఏర్పాటు చేయగా, మొత్తం 2,136 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని అన్నారు. ప్రతి కేంద్రంలో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఆదేశించా రు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా అవస రమైన బస్సులను నడిపించాలని ఆర్టీసీ అధి కారులను అదేశించారు. పశ్న పత్రాల తరలిం పునకు అవసరమైన బందోబస్తును పోలీసు లు కల్పించాలన్నారు. పరీక్షల కేంద్రాల వద్ద 144 సెక్షన్‌ను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష సమయంలో పరీక్ష కేంద్రాల వద్ద కరెంట్ కోతలు ఉండవద్దని, ఫస్ట్ ఎయిడ్‌కిట్, ఓఆర్ ఎస్ ప్యాకెట్‌లతో పాటు మెడికల్ క్యాంపు లను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావే శంలో అదనపు ఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల అర్డీవో వెంకటేశ్వర్లు, పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారీ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత, సిరిసిల్ల తహసీల్ధార్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా

**గట్టుప్పల్, మే :** గట్టుప్పల్ మండలాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. గట్టుప్పల్ మండలకేంద్రం లో రూ. 1.30కోట్లతో నిర్మించే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణం పనులు, రూ. 25లక్షలతో నిర్మించిన గ్రంథాలయాన్ని శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ని ర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి మాట్లాడా రు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని స్పష్టం చేశారు. అన్ని వర్గాల అభ్యున్నతి కో సం ప్రభుత్వం ఎంతో ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకా లను ప్రజలు హర్షిస్తున్నట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన గట్టుప్పల్ మండలానికి అన్ని మౌలిక వసతులు కల్పించి అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. త్వరలోనే అ న్ని ప్రభుత్వ కార్యాలయాల భవనాలు సైతం పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తామన్నారు. మండల ప్రజలకు ఇకపై ఇక్కడి నుంచే వైద్యారోగ్య సేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు. ఇతర ప్రాంతాలకు వె ళ్లాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన కుంభం శ్రీనివాసరెడ్డి, ఆర్డీవో శ్రీదేవి, పంచాయతీరాజ్ డీఈ నాగేశ్వర్‌రావు, ఎంపీడీవో మాధవరెడ్డి, తహసీల్దార్ రాములు, ఎస్ఐ వెంకట్‌రెడ్డి, నాయకులు రావుల రమేష్, పెద్దగోని ముత్యాలుగౌడ్, జగన్నాథం, మేకల ప్రమోద్‌రెడ్డి, పాల్వా యి జితేందర్‌రెడ్డి, అన్వర్, శ్రీరాములు, దోర్నాల భర్వాజ్ నేత, చెరుపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వీర సైనికులు యుద్ధంలో గెలవాలి




మన ప్రగతి న్యూస్/నాగార్జున సాగర్ ప్రతినిధి

నాగార్జున సాగర్ లో వీర సైనికులు ఆత్మ స్థైర్యాన్ని పెంపొందింప చేయడం కొరకు దేశం యొక్క సమైక్యత కోసం ధర్మం కోసం పరిరక్షణ కొరకు ,ఆపరేషన్ సింధూర్, విజయవంతం చేయాలని ఉగ్రవాదులను మట్టు పెట్టడం,యుద్ధంలో సైనికులు విజయం సాధించాలని నాగార్జున సాగర్ బీజేపి పట్టణ అధ్యక్షులు, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆరే బోయిన రాజు , గణేష్ తంగరాజు లు తెలియచేసారు . సైనికులు ఆత్మ విశ్వాసం తో ముందుకు పోయి యుద్ధంలో వారు విజయం సాధించాలని ఆకాంక్షించారు.

## మీసేవ జిల్లా ఉపాధ్యక్షుడిగ నర్వ మండల మల్లం కోటి శంకర్



మన ప్రగతి న్యూస్ /నర్వ

మీసేవ అసోసియేషన్ నూతన కమిటీ నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షులుగా రెండవ సారి నర్వ మండల మీసేవ కేంద్రం నిర్వాహకులు మల్లన్ కోటి శంకర్ ను రాష్ట్ర కమిటీ నియమించింది.శనివారం నారాయపేట జిల్లా కేంద్రం లోని మాడ్రన్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన నూతన జిల్లా కమిటీ ఎన్నిక సమావేశనికి రాష్ట్ర అధ్యక్షులు భైర శంకర్, జనరల్ సెక్రెటరీ అబ్దుల్ మోహిద్ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.మీసేవ నిర్వాహకులతో సమావేశం నిర్వహించిన అనంతరం నిర్వాహకులకు మీసేవ అసోసియేషన్,మీసేవ ఫెడరేషన్ గురించి జిల్లాలోని ఆయా మండలాల మీసేవ నిర్వాహకులకు పలు సలహాలు,సూచనలు చేశారు.జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా నూతన ఉపాధ్యక్షులు శంకర్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు జిల్లాలోని మీసేవ నిర్వాహకుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.నర్వ మండలం నుండి జిల్లా ఉపాధ్యక్షులు గా ఎన్నికైనా శంకర్ కు తోటి మీసేవ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు

## రామరాజును పరామర్శించిన బండ ప్రకాష్



మన ప్రగతి న్యూస్/ హనుమకొండ

దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకుడు తుమ్మలపల్లి మహేందర్ సోదరుడు తుమ్మలపల్లి రామరాజు విద్యుత్ అగాథంతో గాయపడి హనుమకొండలోని ఆజర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పరామర్శించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో ఆజర ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు రామరాజుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. తాను అండగా నిలబడతానని ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ వెంటా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, హన్మకొండ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు బుస్స మల్లేశం , తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి , ఎన్నారై విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

బోయినపల్లి, మే 10 : గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని గుండన్నపల్లిలో రూ.8లక్షలతో సీసీ రోడ్డు, స్తంబంపల్లి గ్రామంలో ఎండోమెంట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న సుగ్రీవ ఆలయానికి శనివారం భూమిపూజ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏ సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకరావాలన్నారు. ప్రతివాడ కు సీసీ రోడ్డు నిర్మించాలనే లక్ష్యంతో రూ3.10కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కొండపోచమ్మ ఆలయానికి రహదారి, మోడల్ స్కూల్‌కు రోడ్డు సౌకర్యం, ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ కింద 1.60కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్‌యాదవ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వన్నెల రమణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి మహేశ్వర్‌రెడ్డి, సెస్‌డైరెక్టర్ కొట్టపల్లి సుధాకర్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కౌడగాని వెంకటేష్, నాయకులు అక్కనపల్లి ఉపేందర్, ఉయ్యాల శ్రీనివాస్‌గౌడ్, సంబ లక్ష్మీరాజం, ఏనుగుల కనుకయ్య, మహమ్మద్, నగేష్, రాజేష్, ప్రవీణ్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులకు ఆహ్వానం

- **జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



మనప్రగతిన్యూస్/జనగామ జిల్లా ప్రతినిధి :

తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ (తాలిమ్) నుండి లైసెన్స్ సర్వేయర్ శిక్షణకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. శనివారం కార్యాలయంలో లేఖలతో మాట్లాడారు. ఆసక్తి గల అర్హులైన అభ్యర్థులు తెలంగాణలోని అన్ని మీ సేవ కేంద్రాలలో లైసెన్స్ సర్వే శిక్షణ కార్యక్రమానికి దరఖాస్తు చేయవచ్చని,ఎంపికైన అభ్యర్థులకు జిల్లా ప్రధాన కేంద్రాలలో మొత్తం 50 పని దినాలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. అభ్యర్థుల అర్హతలు ఇంటర్మీడియట్ (గణిత శాస్త్రం ఒక అంశంగా ఉండాలి) కనీసం 60% మార్కులతో ఐటీఐ డ్రాఫ్ట్స్ మెన్ (సివిల్)డిప్లొమా (సివిల్) బి టెక్ (సివిల్) లేదా ఇతర సమానమైన అర్హత దరఖాస్తు ఫారం, ప్రాస్పెక్టస్ను మే 5 నుండి మే 17 వరకు మీ సేవా కేంద్రాలద్వారా మాత్రమే రూ.100/- చెల్లించి పొందవచ్చున్నారు.దరఖాస్తుల సమర్పణకు చివరి తేదీ 17వరకు (మీ సేవ కేంద్రాల్లో మాత్రమే) దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఫీజు వివరాలు ఓసి అభ్యర్థులకు రూ 10,000బిసి అభ్యర్థులకు రూ 5,000 ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు రూ 2,500లు లైసెన్స్ కలిగిన సర్వేయర్లుగా మారేందుకు ఇదొక సువర్ణ అవకాశమన్నారు.అర్హత కలిగినటువంటి అభ్యర్థులు, తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మానేజ్మెంట్ నుండి విడుదల అయినటువంటి ఈ నోటిఫికేషన్ ని సద్వినియోగ పరుచుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అమ్మకానికిధాన్యాన్ని కుప్పలుగా పోసినరైతులు



మన ప్రగతి న్యూస్/ భూదాన్ పోచంపల్లి

యాదాద్రి భువనగిరిజిల్లా, డివిజన్లోవరిపంటనురైతులు భూదాన్ పోచంపల్లి మండలంలో రైతులు వరి పంటనుఅధికంగా దిగుబడి దీనిలో భాగంగా దిగుబడిచేసిన వరిధాన్యాన్ని అమ్మకానికై మండలంలోని రైతులుధాన్యం కొనుగోలుకేంద్రాల్లో కుప్పలుగా పోయడం జరుగుతుంది. ఇప్పటికే సగానికి పైబడి రైతులు తాముపండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకుతరలించిఅమ్మకానికికుప్పలుగా పోశారు. ఇంకా పలువురు రైతులు తమ తమ చేన్లలో వరి పంటను కోసి ,ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలిస్తూనే ఉన్నారు. కింద పట్టాలుపరిచి, ధాన్యాన్ని పట్టాపై కుప్పగా పోసి, కుప్పపై ధాన్యం తడవకుండా పట్టాలను కప్పి, అకాల వర్షాలకు ముందు జాగ్రత్తపర్చుకుంటున్నారు. దీంతో కొనుగోలుకేంద్రాల్లోతూకానికై సిద్ధంచేశారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర నాయకులు డా. మట్టా. దయానంద్ విజయ్ కుమార్






మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

సత్తుపల్లి మండలం-రేజర్ల గ్రామానికి చెందిన దేశి రెడ్డి బాలకృష్ణారెడ్డి-అంజలి కుమారుడుని వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో నూతన వధూవరులు వరుణ్ కుమార్ రెడ్డి-మల్లిక ను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయుకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ . ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
ఆదివారం
11.05.2025

# అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే "ఆది" కృషి

- అందుబాటులో ఆది
- పలకరింపులో సొంత మనిషి



మన ప్రగతి న్యూస్/ మేడిపల్లివేములవాడ నియోజకవర్గం

అనునిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం తన నివాసంలో ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అందుబాటులో ఉంటూ.ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ప్రజా నాయకుడిగా గత కొన్ని సంవత్సరాలుగా అనేక పోరాటాలు చేసిన ప్రస్థానం, అందుకే ఎమ్మెల్యేగా ప్రజలు గెలిపించారు. అనునిత్యం వేములవాడ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటూ. సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తున్నారని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. గత బి ఆర్ స్ ప్రభుత్వం లో ఎమ్మెల్యే ఎప్పుడు కూడా ఇలా అందుబాటులో ఉండేవారు కాదని ఏ అవసరం ఉన్న ఆఫీస్ ల చుట్టూ తిరిగే వాళ్ళం కానీ ఇప్పుడు ఆది గెలిచాక మా నియోజకవర్గ ప్రజలకి అ బాధలు లేకుండా పోయాయి అని ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# భారత సైనికుల కోసం హనుమాన్ కు పూజలు



మన ప్రగతి న్యూస్/ నెల్లికుదురు:

భారత సైనికుల క్షేమం కోరుతూ మండల కేంద్రం నెల్లికుదురు లోని హనుమాన్ ఆలయంలో బిజెపి,కాంగ్రెస్,బిఆర్ఎస్ నాయకులతో పాటు గ్రామస్తులు సంయుక్తంగా జాతీయ పతాకం తో శనివారం పూజలు చేశారు. భారత్ విజయం కోరుతూ అర్చకులు చంద్రప్రకాష్ వేదమంత్రోచ్ఛరణలతో అర్చన చేశారు.ఈ సందర్భంగా బీరవెల్లి సురేందర్ రెడ్డి,వెన్నం క్రాంతి రెడ్డిలు మాట్లాడుతూ.. పహల్గాం లో పర్యాటకులను పొట్టన పెట్టుకున్న పాకిస్తాన్ ఉగ్ర మూకలను ఆపరేషన్ సింధూర్ తో మన సైనికులు మట్టు పెట్టడం దేశం గర్విస్తోందన్నారు. ఇదే పరంపరలో పిఓకే ను హస్తగతం చేసుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో భవానీ ప్రసాద్,కొత్త సమ్మి రెడ్డి, కస్తూరి శంకర్, వెన్నం సుధాకర్ రెడ్డి దంపతులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్




మనప్రగతి న్యూస్ / యాదాద్రి భువనగిరి ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి:-హైదరాబాద్ లో రాజ్ న్యూస్ వారి విస్సా హెల్త్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం భాగంగా భువనగిరి పట్టణానికి చెందిన డాక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్ (ఎంబిబిఎస్ ఎంఎస్ జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్) రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా,పట్టణ మరియు పరిసర ప్రాంతాల చెందిన ప్రజలకు మంచి వైద్యం అందిస్తూ,అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ,ఉచితంగా మందులు పంపిణీ చేసి,సామాజిక అనేక కార్యక్రమము చేసిన సందర్భంలో నన్ను గుర్తించి ఉత్తమ డాక్టర్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషం ఉందని తెలిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

- స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం
- నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్



మనప్రగతిన్యూస్/పాలకుర్తి నియోజకవర్గం ప్రతినిధి :రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లి వివరించాలని పాలకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ కోరారు.నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు అబద్ధ ప్రచారాలు చేస్తున్నారనినియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్ విమర్శించారు. ఎమ్మెల్యేయశస్వినిరెడ్డి,పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం జనగామ జిల్లా కొడకండ్ల మండలంలోని బోడోని కుంట తండా గ్రామం, చెరువు ముందు తండా,గిర్ని తండా గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం కొడకండ్ల మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు దూదిమెట్ల యాకేష్ యాదవ్ అధ్యక్షతన యూత్ కాంగ్రెస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్వి రెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బిఆర్ఎస్ నాయకులు అబద్ధ ప్రచారాలు చేస్తున్నారనిఅన్నారు.

ప్రతి గ్రామంలో యూత్ కాంగ్రెస్ నాయకులు

పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేయాలని సూచించారు. వచ్చే స్థానిక ఎలక్షన్లో అన్ని గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచులను,ఎంపీటీసీ,జెడ్పిటిసి స్థానాలను కైవసం చేసుకోవాలని సూచించారు. పార్టీలో క్రమశిక్షణతో మెలగాలని అన్నారు.ఈ సమావేశంలో కొడకండ్ల మండలం మండల పార్టీ అధ్యక్షులు ధరావత్ సురేష్ నాయక్,బోడోని కుంట తండా,సీఎం తండా, గిర్ని తండా గ్రామాల అధ్యక్షులు బానోత్ రవి, ధరావత రవి, సుధీర్, యూత్ కాంగ్రెస్ నాయకులు ధరావత్ చంద్రు నాయక్, సురేష్, సంతోష్, కృష్ణ, నీమా, హేమని, వెంకట్రాం, సోములు, నెహ్రూ, రవి, సూరజ్, బిచ్య, దేవా, యాది, సంజీవాలాల్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్లు అశోక్, నరేందర్ నాయక్, సురేష్, సీనియర్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గేటుకు తాళము వేసిన ఇండ్లే టార్గెట్

- ⌘దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసిన నల్లగొండ 1 టౌన్ పోలీస్ ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్




మన ప్రగతి న్యూస్ నల్గొండ జిల్లా ప్రతినిధి

దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుని వద్ద నుండి 22 తులాల బంగారు ఆభరణాలు సుమారు 22 లక్షల విలువ రెండు కటింగ్ మిషిన్లు, గ్లోవ్స్, ఒక సెల్ ఫోన్ స్వాధీనం గతంలో జైలుకు వెళ్లిన ప్రవర్తన మార్చుకోకుండా తిరిగి దొంగతనాలు సి ఆర్ నెంబర్ 71/2025 యు ఎస్ 331(3)305(ఎ) బిఎన్ఎస్ 1 టౌన్ పోలీస్ స్టేషన్ నల్గొండ నల్గొండ పట్టణంలో గత మూడు నెలలుగా కాలనీలలో గేటుకు తాళం వేయడంతో వాటిని లక్ష్యంగా చేసుకొని దొంగతనాలు జరుగుతుండడంతో, నల్గొండ జిల్లా ఎస్పీ ఆదేశానుసారం నల్గొండ డీఎస్పీ శ్రీ కె శివరాం రెడ్డి పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలుగా వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఏమి రెడ్డి రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు ఎస్ఐలతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ క్రమంలో ఉదయం 9 గంటలకు పాతబస్తీలోని ఒక బంగారు ఆభరణాల దుకాణం దగ్గర ఒక వ్యక్తి అనుమానాస్పదంగా బంగారు ఆభరణాలు అమ్మడానికి రావడంతో నమ్మదగిన సమాచారం మేరకు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ మరియు అతని సిబ్బంది అతనిని పట్టుబడి చేసి విచారించగా

## నేరస్తుడి వివరములు

1.పాలడుగు నరేష్ తండ్రి లింగయ్య వ. 30 సం. లు వృత్తి సుతారీ మేస్త్రి ఆర్వో కొత్తపల్లి గ్రామము, నల్గొండ మండలము. ఇతను చిన్నతనం నుండే దొంగతనాలకు అలవాటు పడి తాగుడుకు, చెడు వ్యసనాలకు బానిసై గతంలో 4 కేసులలో జైలుకు వెళ్ళినాడు. ఈ క్రమంలో బాగా అప్పులై తిరిగి తన ప్రవృత్తిని మార్చుకోకుండా దొంగతనాలు చేయడం ప్రారంభించాడు. ఈ సంవత్సరం జనవరి నుండి ఏప్రిల్ వరకు నల్లగొండ పట్టణంలో మొత్తం పది ఇండ్లలో ప్రధాన ద్వారానికి ఉన్న డోర్ హ్యాండిల్‌ను కట్టర్ మెషిన్ తో కటింగ్ చేసి, ఇంట్లోని బీరువాను పగలకొట్టి, అతను పనిచేసే హ్యాండ్ గ్లోవ్స్ తొడుక్కొని బంగారు ఆభరణాలు, నగదు దొంగతనం చేసేవాడు. వాటిలో వచ్చిన డబ్బులను తాగుడుకు, చెడు వ్యసనాలకు ఖర్చు చేసేవాడు. ఇతనిపై వన్ టౌన్ లో 8, టూ టౌన్ లో ఒకటి, రూరల్ లో ఒకటి నమోదు కాగా, ఇతని నుండి 22 తులాల బంగారు ఆభరణాలు, రెండు కటింగ్ మిషిన్లు, ఒక జత గ్లోవ్స్ సీజ్ చేయడం జరిగింది. ఇట్టి కేసును డీఎస్పీ కే శివరాం రెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు సైదులు, సందీప్, గోపాల్ రావు, సిబ్బంది వెంకన్న, వెంకట్ నారాయణ, రబ్బానీ, లింగా రెడ్డి, షకీల్, శ్రీకాంత్, సైదులు, కృష్ణ, అంజద్ లు నిందితున్ని పట్టుబడి చేసినందుకు ఎస్పీ అభినందించారు.

# రామరాజును పరామర్శించిన బండ ప్రకాష్

మన ప్రగతి న్యూస్/ హనుమకొండ

దుగ్గొండి మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకుడు తుమ్మలపల్లి మహేందర్ సోదరుడు తుమ్మలపల్లి రామరాజు విద్యుత్ అగాథంతో గాయపడి హనుమకొండలోని ఆజర ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శనివారం తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు , శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ పరామర్శించారు. గాయాలు తీవ్రంగా ఉండడంతో ఆజర ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు రామరాజుకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. తాను అండగా నిలబడతానని ఆయన కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ వెంటా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెబోయిన అశోక్, హన్మకొండ జిల్లా మత్స్యశాఖ అధ్యక్షులు బుస్స



మల్లేశం , తెలంగాణ ముదిరాజ్ మహాసభ వరంగల్ జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిలి , ఎన్నారై విభాగం రాష్ట్ర కన్వీనర్ శానబోయిన రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మన ప్రగతి
RNI-TEL/2014/56375
ఆదివారం
11.05.2025

# గొర్రెల మందపై కుక్కల దాడి.. 20 గొర్రెలు మృతి.



మన ప్రగతి న్యూస్/హత్నూర:

సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం కాసాల గ్రామానికి చెందిన ఆరెగళ్ళ కిష్టయ్య, పాముల సురేష్ లకు చెందిన గొర్రెలపై కుక్కలు దాడి చేసి చంపివేశాయి. శుక్రవారం రాత్రి కుక్కలు గొర్రెల మందపై దాడి చేయగా 20 గొర్రెలు చనిపోయాయి. గొర్రెల దొడ్డిలో మందను ఉంచిన రైతులు తిరిగి శనివారం ఉదయం చూసేసరికి గొర్రెలు అన్ని మృతి చెంది ఉన్నాయి. గొర్రెలను పరిశీలించగా కుక్కలు దాడి చేసిన గాయాలు కనిపించడంతో గొర్రెలు మృతి చెందినట్లు ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల విలువ దాదాపు రెండున్నర లక్షల వరకు ఉంటుందని, ఒకేసారి 8,10 వరకు కుక్కలు మందలోకి చొరబడి దాడి చేయడంతో మృతి చెందాయని తెలిపారు. ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గొర్రెల కాపరులు కోరారు

# పత్రిక స్వేచ్ఛను హరించడం సరికాదు.

- ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్



మన ప్రగతి న్యూస్/హుజురాబాద్ :

పత్రిక స్వేచ్ఛను హరించడం సరైంది కాదని, సాక్షి దినపత్రిక ఎడిటర్ ధనుంజయ రెడ్డి ఇంటిపై పోలీసుల దాడి హేయమైన చర్య అని టియుడబ్ల్యూజే (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులు నంబి భరణి కుమార్, హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కామని రవీందర్ లు అన్నారు. ధనుంజయ రెడ్డి ఇంటిపై ఆంధ్ర ప్రదేశ్ పోలీసులు దాడి చేయడం నిరసిస్తూ స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో జర్నలిస్టులు ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో జర్నలిజం ప్రత్యేక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా పోలీసులు సాక్షి ఎడిటర్ ఇంటిపై దాడి చేయడం ఏంటని వారు ప్రశ్నించారు. వెంటనే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పాత్రికేయులపై దాడులు మానుకోవాలని, లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చిరుకమరి సత్యరాజ్, ముష్కే శ్రీనివాస్, మచ్చిక చందు, పడాల రమేష్, కేదాసి శ్రీధర్, బత్తుల రాజలింగం, మంతెన కిరణ్ బాబు, టేకుల సాగర్, ఆర్షల్ అజీమ్, కుడి కాల సాయిలు, ఫహీం, నాగవెల్లి రాజు, భారత రజనీకాంత్, గోస్కుల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కొనసాగుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

- బినాగ పత్రిష్ట చేసి మొక్కు తీర్చుకున్న మైనం పల్లి హనుమంత రావు



మనప్రగతి న్యూస్ /గజ్వేల్ రూరల్:

గజ్వేల్ మండలం దిలాల్ పూర్ లోని స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా ఆలయ ప్రాంగణంలో శనివారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు చేతుల మీదుగా నాగ ప్రతిష్ట చేశారు. గత ఏడాది లక్ష్మీనరసింహస్వామి దర్శించుకున్న సందర్భంలో ఇచ్చిన మాట ప్రకారం శనివారం ఆలయ ప్రాంగణంలో నాగ ప్రతిష్ట చేసి మొక్కు తీర్చుకున్నారు. కాగా గత రెండు రోజులుగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో తిరుమల రఘునాథ చార్యులు వైదిక నిర్వహణలో ప్రతిరోజు ఆలయంలో పురుష సూక్త సహిత మూలమంత్ర హవనములు నిర్వహిస్తున్నారు. ఆదివారం సుదర్శన హోమం, లక్ష్మీ నరసింహ స్వామికి శతకటాభిషేకం, చక్ర స్నానం అనంతరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించనున్నారు. సాయంత్రం స్వామివారి పుష్ప రథోత్సవం ఘనంగా జరగనుంది. ఆదివారం జయంతిని పురస్కరించుకొని బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ నరసింహ కళ్యాణం నిర్వహించనున్నారు. ఆలయ కమిటీ చైర్మన్ బురుజు కింది సంతోష్ రెడ్డి, కోశాధికారి అత్తెల్లి రాజేశం గుప్త, కార్యదర్శి రఘుపతి రెడ్డి ఆధ్వర్యంలో ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమాలలో ఆలయ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి రాజిరెడ్డి, కొండల్ రెడ్డి, ముత్యం రెడ్డి, రవీందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, రాష్ట్ర సర్పంచ్ ఫోరమ్ ల రాష్ట్ర కన్వినర్ చిట్కుల్ మైపాల్ రెడ్డి, పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, ఆత్మ కమిటీ చైర్మన్ మద్దూరి మల్లారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు గాడిపల్లి రఘు వర్ధన్ రెడ్డి, ములుగు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గుప్తా, కొమ్ము విజయ్ కుమార్, కాంగ్రెస్ రాష్ట్ర మైనార్టీ జనరల్ సెక్రటరీ మహమ్మద్ ఇక్బాల్, అనిల్ రెడ్డి, కృపానందం, రాజశేఖర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, కప్ప భాస్కర్, నాయిని తిరుపతి,

# భారత స్వాతంత్ర్య చరిత్రలో ఒక మహా జ్వాల శక్తి అల్లూరి





- మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాత గుండాలపాడులో అల్లూరి సీతారామరాజు విగ్రహ ఆవిష్కరణ చేసిన గుమ్మడి

మన ప్రగతి న్యూస్ /ములకలపల్లి

ములకలపల్లి: భారత స్వతంత్ర చరిత్రలో ఒక మహా జ్వాల శక్తి మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య. మండలములో పాత గుండాలపాడు గ్రామంలో మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు 101వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన అల్లూరి సీతారామరాజు విగ్రహాన్ని ఇల్లందు శాసనసభ్యులు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు జరిపిన సాయుధ పోరాటం స్వతంత్ర ఉద్యమాలు ఒక ప్రత్యేక అధ్యాయం అని సాయుధ పోరాటం ద్వారానే స్వతంత్రం వస్తుందని వస్తుందని నమ్మి దాని కొరకే తన ప్రాణాలర్పించిన యోధుడు మన్యం విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు అని మాట్లాడారు. మన దేశ సంపదను కాపాడుకోవాలని తన చదువును కూడా పక్కన పెట్టి ఆయన గిరిజన గ్రామాలలో ఆదివాసులను కూడాపెట్టుకొని బ్రిటిష్ సైన్యంపై ఎదురు నిలిచి పోరాడిన మన్యం వీరుడు అని కొనియాడారు. అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కచేల రంగారెడ్డి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ముద్దుబిక్షం మాట్లాడుతూ. అల్లూరి సీతారామరాజు 27 ఏళ్ల వయసులోనే నిరక్షరాశులు నిరుపేదలు అమాయకులైన అనుచరులతో చాలా పరిమితి వనరులతో బ్రిటి సామ్రాజ్యమని మహాశక్తిని ఢీకొన్నాడని బ్రిటిష్ వాళ్ల దేశంలోని అన్ని వర్గాల ప్రజలను వేధించారు ముఖ్యంగా గిరిజనులను వారి హక్కులను కాలరాచారని అల్లూరి సీతారామరాజు గిరిజనుల హక్కుల కోసం బ్రిటి సామ్రాజ్యవాదానికి ఎదురు నిలిచాడని 1922 ఆగస్టు 22న ఆరంభమైన ఈ మన్యం వీరుని విప్లవ పోరాటం 1924 మే 7 వరకు ముగిసిందని మాట్లాడారు అమరుడు మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు విప్లవ పోరాటాలను అలుమరుచుకొని ఉద్యమాలలో ముందుకు పోవాలని నేడు అధికారంలోకి వచ్చిన కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను ముఖ్యంగా ఆదివాసి గిరిజనుల హక్కులను కాలరాస్తున్నాయని, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల హామీలలో ఏ ఒక్కటి సరిగ్గా అమలు చేయట్లేదని. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని చేయని యెడల ఉద్యమాలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా పార్టీ డివిజన్ కార్యదర్శి గోకినపల్లి ప్రభాకర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నూపా భాస్కర్, అమర్లపూడి రాము జిల్లా కమిటీ సభ్యులు కల్లూరి కిషోర్ పోతుగంటి లక్ష్మణ్, టీ దుర్గ, సాయి, పార్టీ మండల కార్యదర్శి కోర్స రామకృష్ణ, మండల కమిటీ సభ్యులు నకరికంటి నాగేశ్వరరావు ఎస్ వెంకటేశ్వర్లు ఎన్ సరోజినీ కే పద్మ కారం వెంకటేష్ పి నాగేశ్వరరావు వెల్కమ్ చలమన్న ఊరు గంటి శ్రీను అశ్వరావుపేట పార్టీ మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు దమ్మపేట పార్టీ మండల కార్యదర్శి కురసం ముత్యాలరావు భూర్గంపాడు మండల కార్యదర్శి మల్సూర్ మరియు అరుణోదయ కళాకారులు గ్రామ కమిటీ కార్యదర్శులు, సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడితే వాహన యజమానులపై, తల్లిదండ్రులపై చర్యలు తప్పవు

- గరిష్టంగా రూ.25,000/- జరిమానా, జైలు శిక్ష. 25 సం.రాల వయస్సు వరకు డ్రైవింగ్ లైసెన్స్ రాదు.
- జిల్లా వ్యాప్తంగా వారం రోజులుగా మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్.
- రోడ్డు భద్రత, మోటారు వాహన నియమ నిభందనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు.
- కె. నరసింహ ఐపిఎస్ ఎస్పీ సూర్యాపేట




మన ప్రగతి న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి

5వ తేది నుండి గత వారం రోజులుగా సూర్యాపేట జిల్లా పోలీసులు నిర్వహించిన స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సూర్యాపేట పట్టణం, సూర్యాపేట రూరల్ పరిధిలో పట్టుబడిన 73 మంది మైనర్ పిల్లలను వాళ్ల తల్లిదండ్రులను పిలిపించి సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ నందు వాహన చట్టాలు, రోడ్డు భద్రత, ప్రభుత్వం అములోకి తెచ్చిన కొత్త నిభందనలు, జరిమానా శిక్షలు వాహన యజమానులపై తల్లిదండ్రులపై చర్యలు మొదలగు అంశాల గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం నందు జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్ ముఖ్యఅతిథిగా పాల్గొని మైనర్ పిల్లలకు వాళ్ల తల్లిదండ్రులకు వాహన యజమానులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన చట్టాలు వాటి పరిణామాలు గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖ రోడ్డు భద్రతా నియమాల పట్ల పటిష్టంగా పనిచేస్తుందని, ప్రతిరోజు వాహనాలు తనిఖీలు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రమాదాల నివారణలో కోసం నూతనమైన కార్యాచరణ చేపట్టామని తెలిపారు. రోడ్డు భద్రత ప్రమాదాల నివారణలో భాగంగా ఈనెల 5వ తేదీ రోజు నుండి వారం రోజులుగా సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో మరియు ముఖ్య పట్టణాల్లో మైనర్ డ్రైవింగ్ పై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగిందన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ నందు వాహనాలు నడుపుతున్న 239 మంది పిల్లలను గుర్తించి వాహనాలు సీజ్ చేయడం, కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగినది, ఈ స్పెషల్ డ్రైవర్ నందు సూర్యాపేట పట్టణం మరియు రూరల్ పరిసర ప్రాంతాల్లో పట్టుబడిన 73 మంది పిల్లలను వాళ్ల తల్లిదండ్రులను వాహన యజమానులను సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్ కు పిలిపించి ఈరోజు ఇక్కడ కౌన్సిలింగ్ నిర్వహించినామని తెలిపారు. పిల్లలు ఎదగడం అంటే భౌతికంగా ఎదగడం కాదు వారు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగడం అన్నారు పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని వారికి వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు, పిల్లలకు వాహనాలు ఇవ్వడం ద్వారా వారు ప్రమాదాలకు గురవుతూ ఇతరులను ప్రమాదాల బారిన పడేస్తున్నారు అని తెలిపారు. పిల్లలను ఆదిలోనే మంచి లక్షణాలు అలవరుస్తూ పెంచాలి, ఎవరైనా చెడు ప్రవర్తన కలిగి ఉంటే వారికి కౌన్సిలింగ్లు నిర్వహించి లేదా చట్టపరిధిలో అవగాహన కల్పిస్తూ మంచి మార్గం వైపు నడిచేలా కృషి చేయాలి అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన వాహన నియమ నిభదనల ప్రకారం మైనర్ డ్రైవింగ్ చేస్తూ ఒక్కసారి పట్టుబడితే అతనికి 25 సంవత్సరాల వయసు వచ్చేవరకు డ్రైవింగ్ లైసెన్స్ ఇవ్వడం కుదరదు అని గుర్తు చేశారు, అలాగే గరిష్టంగా 25 వేల రూపాయల జరిమానా విధించడం తల్లిదండ్రులపై వాహన యజమానులపై చర్యలు తీసుకుంటూ జైలుకు పంపడం లాంటివి ఈ కొత్త చట్టం ద్వారా ప్రభుత్వం అమలు చేస్తుందని హెచ్చరించారు. జిల్లా వ్యాప్తంగా ఇలాంటి స్పెషల్ డ్రైవ్ లను కొనసాగిస్తామని వాహన చట్టాల నిబంధనలు ఉల్లంఘిస్తూ ఎవరైనా వాహనాలు నడిపితే వాళ్లపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం నందు సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి పార్థసారథి, సూర్యాపేట పట్టణ సిఐ వీర రాఘవులు, సూర్యాపేట రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సైలు ఆంజనేయులు బాలు నాయక్, సాయిరాం, ఏడుకొండలు, ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

# విద్యుత్ ప్రమాదం లో మృతి చెందిన కుటుంబానికి 5 లక్షల డిపాజిట్ బాండ్‌ను అందజేసిన ఎమ్మెల్యే



మనప్రగతిన్యూస్ /జోగులాంబగద్వాలజిల్లా ప్రతినిధి:

జోగులాంబ గద్వాల జిల్లా లోని కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గట్టు మండల పరిధిలోని చాగదోన గ్రామానికి చెందిన గుంజపల్లి ముని స్వామి విద్యుత్ షాక్ తో గత ఆరు నెలల క్రితం మరణించారు వారి భార్య గుంజపల్లి సరోజ కు ప్రభుత్వం తరుపున విద్యుత్ శాఖ నుండి ఆర్థిక సాయం నుగద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి చేతుల మీదుగా విద్యుత్ ప్రమాద పరిహారం 5 లక్షల రూపాయలచెక్కులను అందజేశారు. భర్త చనిపోయి ఆపద స్థితిలో ఉన్న మమ్మల్ని ఆదుకున్నందుకు తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కి ఎమ్మెల్యే కి విద్యుత్ అధికారులతో మాట్లాడి త్వరగా మాకు పరిహారం వచ్చే విధంగా కృషి చేసిన మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్ కి విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలుఈ కార్యక్రమంలో మాజీ డి ఈ తిరుపతిరావు మాజీ సర్పంచులు %=% ఉరుకుందు, మైలగడ్డ చంద్రశేఖర్ , ఎంపీపీ విజయ్ కుమార్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, విద్యుత్ గుంజేపల్లె ఉరుకుంద అంతంపల్లి దానప్ప తిమ్మప్ప నాయకులు కార్యకర్తలు

RNI-TEL/2014/56375
జిల్లా ప్రగతి
మన ప్రగతి
ప్రతి అక్షరం ప్రగతి కోసం
...తెలుగు జాతీయ దిన పత్రిక

ఆదివారం
11.05.2025

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన సంతోషం నాయక్



మన ప్రగతి న్యూస్/ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి మండలంలోని ఆయా గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సీఎంఆర్ఎఫ్ చెక్కులు 55 మంది లబ్ధిదారులకు15 లక్షల 28 వేల రూపాయలు మంజూరయ్యాయి .స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆదేశానుసారం మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా ఆధ్యర్యంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సంతోష్ నాయక్ ఆధ్వర్యంలో శనివారం ఆయా గ్రామ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు లబ్ధిదారుల ఇంటికి వెళ్లి పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులుమరియు యూత్ అధ్యక్షులు గ్రామ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## కొత్తపల్లి గ్రామ వాల్మీకి నూతన కార్యవర్గ సంఘం ఎన్నిక



మన ప్రగతి న్యూస్/ నర్వ

జిల్లా వాల్మీకి కమిటీ పిలుపు మేరకు శనివారం నర్వ మండలం కొత్తపల్లి గ్రామ వాల్మీకి సంఘం నూతన కమిటీని మండల వాల్మీకి సంఘం నాయకుల ఆధ్వర్యంలో శనివారం కొత్తపల్లి గ్రామం ఆంజనేయ దేవాలయం వద్ద జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి పసుల నీరాజ్ అడ్వకేట్.. జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం నరసింహ. కార్యవర్గ సభ్యులు పెద్దకర్మూరు లక్ష్మణ . మండల కమిటీ అధ్యక్షులు కావాలి అయ్యన్న ల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు కె.గోవింద్, ప్రధాన కార్యదర్శిలు బి రాములు, ఉపాధ్యక్షులు మేకల కర్రెన,బి నర్సిములు, కోశాధికారి బి.రామచంద్రి, ప్రచార కార్యదర్శి బి.రుక్కన్న, కార్యదర్శి కెంశవులు,కార్య వర్గ సభ్యులు రాజు,సబన్న, మోహన్ బాబు, ఆంజనేయులు,గోవింద్, రామాంజనేయులు, చిన్న అశన్న,సూరి,గౌరవ అధ్యక్షురాలు డీలర్ హన్మంతు.లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు , కృష్ణ, అశోక్, తదితర గ్రామ వాల్మీకి సంఘం, మండల వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు.. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులు కార్యవర్గ సభ్యులను సీనియర్ నాయకులు సన్మానించారు

## కొనుగోలు కేంద్రాలు తనిఖీ

- రైతులు తెచ్చిన వడ్లను వెంటనే కొనుగోలు చేయాలి
- తహశీల్దార్ నాగరాజు



మన ప్రగతి న్యూస్./నరసింహుల పేట

మండలంలోని పెదనాగారం పి పి సి సెంటర్ కొనుగోలు సెంటర్లో తనిఖీలు నిర్వహించినట్లు స్థానిక తహశీల్దార్ సిహెచ్ నాగరాజు శనివారం తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ కొనుగోలు సెంటర్లో ఇన్చార్జి లకు కొనుగోలు చేసిన వడ్లను త్వరగా సంబంధించిన రైస్ మిల్లులకు వడ్లను పంపియాలని ఆయన అన్నారు పెద్ద నాగారం శేషయ్య రైస్ మిల్లును తనిఖీ చేసి వడ్లు త్వరగా దిగుమతి చేసుకోవాలని ఆదేశాలు ఇవ్వనైనది. రైతులు ఎండిన ధాన్యాన్ని తెచ్చి మద్దతు ధర పొందాలన్నారు. ధాన్యాన్ని బయటి వ్యక్తులకు అమ్మవద్దని, రైతు తెచ్చిన ప్రతి ధాన్యం గింజ తో సహా కొంటామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో క్షేత్రస్థాయి పర్యవేక్షణ చేసి, రైతులకు ఇబ్బందులు కలగకుండా అధికారులకు ఆదేశించారు.హమాలీలను, కాంటాలను పెంచుకొని టార్పాలిన్లు, గన్నీ బ్యాగుల అందుబాటులో ఉంచుకోవాలన్నారు. తప్పిదాలతో కృత్రిమ సమస్యలను సృష్టించొద్దని ఐకెపిసెంటర్లకు ఆదేశించారు.

# గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన విద్యుత్ అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం






మన ప్రగతి న్యూస్/ ములకలపల్లి

అశ్వారావుపేట నియోజకవర్గంలో అశ్వారావుపేట అచ్యుతాపురం తిరుమలకుంట కావడిగుండ్ల పార్కలగండి గ్రామాలలో నూతనంగా నిర్మించబోయే విద్యుత్ సబ్‌స్టేషన్‌ల ప్రారంభోత్సవ ఆవిష్కరణలు స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అధ్యక్షతననారంవారిగూడెం ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీ ఆవరణలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు నూతన సబ్‌స్టేషన్‌ల నిర్మాణం ద్వారా గ్రామీణ ప్రాంతాలకు మెరుగైన విద్యుత్ సదుపాయం లభించనుందని తెలిపారుఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు జిల్లా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ,వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు ముఖ్య నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు..

## పిహెచ్సి ని ఆకస్మిక తనిఖీ చేసిన డి.ఐ.ఓ



మనప్రగతి న్యూస్/ శంకరపట్నం:

శంకరపట్నం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని శనివారం జిల్లా ఇమ్యు నైజేషన్ అధికారి సాజిదా ఆకస్మిక తనిఖీ చేశారు.మండల పరిధిలోని ఆరోగ్య,ఉప కేంద్రాలలోని వ్యాక్సినేషన్ రిజిస్టర్ ను,వ్యాక్సిన్ స్టోరేజ్ గదిని,పాథాలాజికల్ ల్యాబ్,గత నెలలో సాధారణ ప్రసవాలపై వైద్య సిబ్బంది పనితీరుపై సంతృప్తి చెందినట్లు డాక్టర్ శ్రావణ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పిహెచ్సి డాక్టర్ శ్రావణ్,సి.హెచ్.ఓ భాస్కర్,ల్యాబ్ టెక్నీషియన్ సంధ్య,స్టాఫ్ నర్సులు స్వప్న,రజిత లు పాల్గొన్నారు.

## కూలర్ షాక్‌తో తల్లీకూతుళ్ల దుర్మరణం

మన ప్రగతి న్యూస్ జుక్కల్



జుక్కల్ మండలంలోని గుల్లతాండలో విషాదం నెలకొంది .శనివారం తెల్లవారుజా మున విద్యుత్ షాక్ తో తల్లికూతురు మృతి చెందారు.స్థానికుల కథనం ప్రకారం గుల్లతాండకు చెందిన చవాన్ శంకబాయి (36) కూతురు చవాన్ శివాణి (14)ఇంట్లో నిద్రపోతున్న క్రమంలో ఎండ వేడిమి నివారణ కోసం కూలర్ పెట్టుకోగా ప్రమాదవశాత్తు చవాన్ శివాని ఎడమ కాలు కూలర్ కోసం ఏర్పాటుచేసిన నీటిలో పడగా ప్రమాదవశాత్తు ఆ నీటిలో విద్యుత్ ప్రవహించి కాలు పాక్షికంగా కాలిపోవటమే కాకుండా ఆమె అక్కడికక్కడే మృతి చెందింది.కూతురు పక్క నిద్రపోతున్న తల్లి కి కూడా కూతురు ద్వారా విద్యుత్ ప్రవహించి ఆమె కూడా మృతి చెందింది. కొడుకు ప్రతీక్ బయట పండుకోవడంతో తెల్లవారుజామున ఇంట్లోకి వెళ్లి చూడగా తల్లి చెల్లెలు మృత్యువాత పడటంతో ఇట్టి విషయాన్ని తాండవాసులకు తెలపడంతో వారు విద్యుత్తును నిలుపుదల చేయించారు.కుటుంబ యజమాని అయిన ప్రహ్లాద్ చవాన్ డ్రైవర్ గా ఉండటంతో ఆయన ఇతర ప్రాంతాలకి వెళ్లినట్టు వారు తెలిపారు.ప్రహ్లాద్ చవాన్ కు భార్య ఇద్దరు కూతురు,ఒక కొడుకు ఉండగా భార్య చిన్న కూతురు మృత్యువాత పడటం మరో కూతురు బంధువుల వద్దకు పోవడంతో ప్రాణం దక్కిందని,తాండవాసులు తెలిపారు.పోలీసులకు సమాచారం అందించడంతో జుక్కల్ ఎస్సై పోలీసులతోపాటు బిచ్కుంద సీఐ నరేష్ సంఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## అండాలు దశదిన కార్యక్రమానికి హాజరైన పిఎసిఎస్ చైర్మన్ మల్గ. శ్రీశైలం.



మన ప్రగతి న్యూస్. లింగాల గణపురం.

లింగాల గణపురం మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాజా రవీందర్ రెడ్డి ఏఎంసి డైరెక్టర్ శ్రీలత రెడ్డి తల్లి గారైన అండమ్మ ఇటీవలే అనారోగ్యంతో మరణించిన దశదిన కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మండల నాయకులు పాల్గొని ఫోటోకు పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించి కుటుంబానికి ఓదార్చే ప్రగాఢ సానుభూతిని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు రాజశేఖర్ మాజీ ఎంపీటీసీలు బిక్షపతి మహర్షి జీడికల్ దేవస్థాన కమిటీ సభ్యులు మంద శ్రీధర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి కడకంచి రమేష్ మాజీ సర్పంచ్ సాయి మల్లయ్య కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి నరసింహులు కిషన్ ఎడ్ల యాకూబ్ ఎడ్ల వీర నరసింహులు బిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు అసౌకర్యానికి గురికాకూడదు

- కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలి
- తహసిల్దార్ రాజు



మన ప్రగతి న్యూస్/నెల్లికుదురు:

రైతులు ఎలాంటి అసౌకర్యాన్ని గురికాకుండా కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత మిల్లులకు పంపించాలని తాసిల్దార్ కొని చింతల రాజు అన్నారు. మండలంలోని పిఎసిఎస్ తదితర అన్ని కేంద్రాల్లో శనివారం సందర్శిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు పక్రియ జరుగుతుందని కొనుగోలు చేసిన ధాన్యం పూర్తిగా సంబంధిత రైస్ మిల్లులకు తరలించబడింది. మిగిలిన ధాన్యాన్ని కూడా వేగంగా తరలించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయబడ్డాయని ,రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామని రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి ధాన్యం నిల్వల సమస్యను నివారించేందుకు అధికారులు పటిష్టమైన చర్యలు చేపట్టామ ని తాసిల్దార్ తెలిపారు.

## ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్



మన ప్రగతి న్యూస్/ సత్తుపల్లి ఆర్సీ.

వేంసూరు మండలం- భీమవరం గ్రామంలో సుమారుగా 200 మంది ఉపాధి హామీ కూలీలకు గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మజ్జిగ పాకెట్లు, బిస్కెట్లు, అరటి పండ్లు మరియు రెండు కూలింగ్ వాటర్ క్యాన్లు ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనిచేసే కూలీలు ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి,పని ప్రదేశంలో నీడ, మంచినీరు,ఫస్ట్ ఎయిడ్ కిట్లు దగ్గరలో ఉంచుకోవాలి,

అదేవిధంగా వేసవిలో ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు,పని సమయంలో నీడ ఉండేలా చూసుకోవాలి, తగినంత నీరు అందుబాటులో ఉంచుకోవాలి వారు తెలిపారు.ఈ కార్యక్రమం లో వేంసూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాసర చంద్రశేఖర్ రెడ్డి,ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉప అధ్యక్షులు పుచ్చకాయల సోమిరెడ్డి,వేంసూరు మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు.

Printed published and owned by medaraboina srinivas Gangaputra street, Nersampet, Dist:Warangal, Telangana -506132. Phone 8341423389. Mail id: manapragathinews@gmail.com.rni, TEL.TEL/2014/56375